ong-9_ong-9.qxd 4/8/2026 12:29 AM Page 1



## డాక్టర్ రామ్‌కుమార్ సేవలు అభినందనీయం..

**- నిరాశ్రయులకు ఉచిత వైద్య సేవలు - ప్రారంభించిన విశాఖ సీపీ బగ్చీ**

**విశాఖపట్నం, ఏప్రిల్ 7,ప్రభాతవార్త**

11 ఏళ్ల క్రితమే లక్ష్మీగాయత్రి పేరిట ట్రస్టు, ఆస్పత్రి ప్రారంభించి, ఇప్పటి వరకు 600వరకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించిన డాక్టర్ కాండ్రేగుల వెంకట రామ్‌కుమార్ సేవలు అభినందనీయమని పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బగ్చీ కొనియాడారు. లక్ష్మీ గాయత్రి ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఆర్టీసీ కాంప్లెక్సు సమీపంలో ఉన్న నిరాశ్రయ గృహం లో ఉచిత వైద్య సేవల్ని సీపీ బగ్చీ ప్రారంభించి మాట్లాడారు. ప్రతి నెలా పేదల కోసం శిబిరాల్ని ఏర్పాటు చేసి, ఉచితంగా వైద్యం, మందులు అందజేస్తున్న రామ్‌కుమార్‌ను సీపీ అభినందించారు. ఈ సారి ప్రత్యేకంగా నిరాశ్రయుల కోసం డాక్టర్ రామ్‌కుమార్ 20బియ్యం బస్తాల్ని కూడా అందజేశారన్నారు. ప్రతి నెల కూడా 20 బియ్యం బస్తాలని ఇస్తామని కె.వి.రాంకుమార్ అన్నారు."ఆపరేషన్ జ్యోతిర్గమయ"లో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి మందుల్ని అందుబాట్లో ఉంచడంపై పేదలు కతజ్ఞతలు తెలియజేశారు. పేదలు, వద్ధులు ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించొచ్చని, మందులు నిత్యం అందుబాట్లో ఉంటాయని ఈ సందర్భంగా రామ్‌కుమార్ తెలిపారు. వద్ధులకు అల్పాహారం పెట్టించారు. కార్యక్రమంలో లక్ష్మీగాయత్రి ఆస్పత్రి డాక్టర్స్ రమేష్, ఆనంద్, జనసేన పార్టీ డాక్టర్స్ సెల్ ప్రతినిధి వాకా సునీత, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## గాజువాక శాఖ గ్రంథాలయానికి గోడ గడియారం బహూకరణ

**గాజువాక,ఏప్రిల్ 7,ప్రభాతవార్త**



స్థానిక శాఖ గ్రంథాలయానికి విద్యా వికాస్ జూనియర్ కళాశాల యాజమాన్యం అండగా నిలిచింది. గ్రంథాలయానికి వచ్చే చదువరులు, విద్యార్థుల సౌకర్యార్థం కళాశాల సిబ్బంది మంగళవారం ఒక పెద్ద గోడ గడియారాన్ని బహూకరించారు. కళాశాల డైరెక్టర్ వశిష్ట, ప్రిన్సిపాల్ మహేంద్ర, వైస్ ప్రిన్సిపాల్ రాజులు కలిసి ఈ గడియారాన్ని గ్రంథాలయ అధికారిణి బి. సూర్యకళకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రంథాలయానికి వచ్చే విద్యార్థులు సమయపాలన పాటిస్తూ పోటీ పరీక్షలకు సిద్ధమవ్వాలనే ఉద్దేశంతో దీనిని అందజేసినట్లు తెలిపారు. గ్రంథాలయాధికారి సూర్యకళ మాట్లాడుతూ.. గ్రంథాలయ అవసరాలను గుర్తించి స్పందించిన కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పాత పద్ధతిలోనే వైద్య బీమా ప్రీమియం కొనసాగించాలి

**గాజువాక,ఏప్రిల్ 7,ప్రభాతవార్త**




విశాఖ స్టీల్‌ప్లాంట్ విశ్రాంత ఉద్యోగుల మెడికల్ ఇన్సూరెన్స్ (వైద్య బీమా) ప్రీమియం పాత పద్ధతిలోనే కొనసాగించాలని సిఐటియు జిల్లా నాయకులు ఎన్.రామారావు డిమాండ్ చేశారు. బీమా ప్రీమియంను భారీగా పెంచుతూ యాజమాన్యం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం ఉక్కు ప్రధాన పరిపాలన భవనం ఎదుట విశ్రాంత ఉద్యోగులు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ.. ప్లాంట్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన 21 వేల మంది విశ్రాంత ఉద్యోగులపై యాజమాన్యం అదనపు ఆర్థిక భారం మోపడం అన్యాయమన్నారు. గతంలో ఒక్కొక్కరికి రూ. 1,300 ఉన్న ప్రీమియంను ఏకపక్షంగా రూ. 8,512కు పెంచుతూ సర్క్యులర్ జారీ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు స్వయంగా జోక్యం చేసుకున్నా యాజమాన్యం మొండిగా వ్యవహరించడం సరికాదన్నారు. నాయకులు డి.ఆదినారాయణ, జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ.. నెలకు రూ. వెయ్యి నుంచి 3 వేల వరకు మాత్రమే పెన్షన్ పొందుతున్న విశ్రాంత ఉద్యోగులు ఇంత భారీ మొత్తం చెల్లించడం అసాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.కృష్ణారావు, వై.టి.దాస్, పెద్దిరాజు, శివరాం, టి.చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## సొంత వైద్యం వద్దు.. ఆరోగ్యంపై శ్రద్ధ వహించం

**- డిసెయింట్ ఆన్స్ కళాశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు**

**గాజువాక,ఏప్రిల్ 7,ప్రభాతవార్త**




"ఆరోగ్యమే మహా భాగ్యం.. దానిని కాపాడు కోవడం ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత" అని మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా అన్నారు. మంగళ వారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరిం చుకుని కళాశాల విద్యార్థినులతో కలిసి ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్నపాటి అనారోగ్యం కలిగినా అశ్రద్ధ చేయకుండా నిపుణులైన వైద్యులను సంప్రదించాలన్నారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ కాస్లిన్ మాట్లాడుతూ యువత వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యంపై దృష్టి సారించాలని కోరారు. ఎన్ఎస్ఎస్ అధికారులు భాగ్యలక్ష్మి, అనసూయదేవి, నదియా ఆరోగ్య దినోత్సవ విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు జవహర్ నగర్ వీధుల్లో ర్యాలీ నిర్వహించి ప్లకార్డులతో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అట్టహాసంగా బొర్రమాంబ అమ్మవారి పండుగ

**గాజువాక, ఏప్రిల్ 7,ప్రభాతవార్త**



:అగనంపూడి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ బొర్రమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం మంగళవారం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సభ్యులు, ఉమ్మడి విశాఖ జిల్లా డీసీసీబీ అధ్యక్షులు కోన తాతారావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు కమిటీ చైర్మన్ చిత్త గణేష్ మరియు సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కోన తాతారావు మాట్లాడుతూ.. అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన వార్డు అధ్యక్షులు గవర సోమశేఖర రావు, మేడిశెట్టి విజయ్, నాయకులు పాముల వసంత్, పెద్దిరెడ్ల భాస్కర్, బొబ్బరి నాగేశ్వర రావు, లక్కరాజు సన్నీ, నారపిన్ని అప్పలరాజు, శీరంశెట్టి వెంకట్రావు, తలారి సన్యాసిరావు, పవణ్, చిత్త లక్ష్మణ్, బలిరెడ్డి సోమునాయుడు, ప్రసాద్, మింది నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమస్యలపై అప్రమత్తత అవసరం: అపోలో సిఒఒ కృష్ణ ప్రసాద్

**ఆరిలోవ, ఏప్రిల్7, ప్రభాతవార్త**

అపోలో హాస్పిటల్స్ హెల్త్ ఆఫ్ ది నేషన్ నివేదిక ప్రకారం మనవాళికి ఆరోగ్య ప్రమాదాలు ముందుగా వస్తున్నాయని ఏదో ఒక వ్యాదితో బాధపడుతున్నారని ఆరోగ్యం యెడల అప్రమత్తత అవసరమని అపోలో సి ఒ ఒ డా. కృష్ణ ప్రసాద్ సూచించారు. జనాభాలో దాదాపు సగం మందికి ప్రీడయాబెటిస్ లేదా డయాబెటిస్ ఉందని,10 మందిలో 8 మంది అధిక బరువుతో ఉన్నారన్నారు. విటమిన్ దీ మరియు బీ12 లోపం అధిక స్థాయిలో ఉండడంతోపాటు తగ్గిపోతున్న ఫిట్నెస్ అంతరాలు ఆరోగ్య ప్రమాదాల స్థాయిని సూచిస్తున్నట్లు తెలిపారు. వైజాగ్ పరిసర ప్రాంతాలలో చేసిన హెల్త్ చెకప్ లో భాగంగా ప్రతి 100 మందిలో 27 మంది మధుమేహంతో బాధపడుతున్నారని, ప్రతి 100 మందిలో 18 మంది గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారని, ప్రతి 100 మందిలో 26 మంది రక్త హీనతతోను,ప్రతి 100 మందిలో 80 మంది స్థూలకాయంతో బాధపడుతున్నారని వెల్లడించారు. ఈ దేశవ్యాప్త రిపోర్ట్ రిలీజ్ సందర్భంగా అపోలో వ్యవస్థపాక చైర్మన్ డా. ప్రతాప్ సి. రెడ్డి నివేదిక ప్రకారం దేశం యొక్క నిజమైన బలం దాని ప్రజల ఆరోగ్య శ్రేయస్సు పై ఆధారపడి ఉంటుందని తెలిపారు.మానవాళి అనారోగ్యాల బారిన పడకుండా ముందస్తుగా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని తద్వారా సంపూర్ణ ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చని సూచించారు.

# మధురవాడలో రిజిస్ట్రేషన్ మాఫియా?



- ఏసీబీ దాడులు జరిగినా మారని వ్యవహారశైలి
- డాక్యుమెంట్ రైటర్లకు కేంద్రంగా మారిన కార్యాలయం
- మధ్యవర్తుల ఆధిపత్యంలో సామాన్యులపై అదనపు భారం
- పునరావృతమవుతున్న అవినీతి ఆరోపణలు
- ఏసీబీ మళ్లీ దిగితే మధురవాడలో ఏమేమి బయటపడతాయో..?

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**

విశాఖ నగర పరిధి విస్తరణతో భూముల కొనుగోలు-అమ్మకాలకు ప్రధాన కేంద్రంగా మారిన మధురవాడ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం చుట్టూ వినిపిస్తున్న అవినీతి ఆరోపణలు ఇటీవలి కాలంలో మరింత తీవ్రంగా చర్చకు వస్తున్నాయి. ప్రతి రోజు భారీ స్థాయిలో భూములు, అపార్ట్‌మెంట్లు, వాణిజ్య స్థలాల రిజిస్ట్రేషన్లు జరిగే ఈ కార్యాలయం ప్రభుత్వ సేవా కేంద్రం కంటే, డాక్యుమెంట్ రైటర్లు-బ్రోకర్లకు ప్రధాన కార్యాచరణ స్థలంగా మారిందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. కార్యాలయానికి నేరుగా వచ్చే సాధారణ ప్రజలు అధికారిక ప్రక్రియలోకి వెళ్లే ముందు, బయటే కూర్చున్న మధ్యవర్తుల వద్దకు మళ్లించబడుతున్నారన్న అభిప్రాయం స్థానికంగా స్పష్టంగా వినిపిస్తోంది. గతంలో రాష్ట్రవ్యాప్తంగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలపై ఆంధ్రప్రదేశ్ యాంటీ కరప్షన్ బ్యూరోర్ నిర్వహించిన తనిఖీల్లో రికార్డుల నిర్వహణ, అధికారేతర వ్యక్తుల జోక్యం, నగదు లావాదేవీలు, పెండింగ్ ఫైళ్లపై ప్రశ్నలు తలెత్తిన విషయం తెలిసిందే. అదే తరహాలో మధురవాడ కార్యాలయంపైనా మరోసారి లోతుగా దృష్టి సారిస్తే, కార్యాలయం చుట్టూ ఏర్పడిన డాక్యుమెంట్ రైటర్ల వ్యవస్థ, అధికారిక ప్రక్రియపై వారి ప్రభావం, ఫైళ్ల కదలికలో వారి పాత్ర వంటి అంశాలు మరింత స్పష్టంగా బయటపడే అవకాశముందని స్థానిక వర్గాలు భావిస్తున్నాయి.ప్రస్తుతం కార్యాలయం వెలుపలే అసలు ప్రక్రియ మొదలవుతోందన్నది ఎక్కువగా వినిపిస్తున్న ఆరోపణ. భూమి కొనుగోలు లేదా అమ్మకం కోసం వచ్చిన వారు ముందుగా ప్రభుత్వ కౌంటర్ వద్దకు వెళ్లకముందే,"ఏ పని?","ఎంత విలు?","ఏ సర్వే నంబర్?" అంటూ వివరాలు తెలుసుకునే డాక్యుమెంట్ రైటర్ల వద్దకే చేరుతున్నారని చెబుతున్నారు. భూమి పత్రాలు, లింక్ డాక్యుమెంట్లు, ఈసీ, ఆదాయపత్రాలు, గుర్తింపు కార్డులు అన్నీ పరిశీలిస్తున్నట్టు నటిస్తూ, తర్వాత మొత్తం ప్రక్రియను తమ చేతుల్లోకి తీసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఫీజు ఎంతన్న దానికంటే ముందుగా"మొత్తం పని ఖర్చు" అనే పేరుతో అధిక లెక్క చెబుతున్నారని పలువురు బాధితులు పేర్కొంటున్నారు.స్థానికంగా వినిపిస్తున్న ఫిర్యాదుల ప్రకారం భూమి విలువను బట్టి 1 శాతం నుంచి 3 శాతం వరకు అదనపు చెల్లింపులు డిమాండ్ అవుతున్నాయి. అధికారిక రుసుములు చెల్లించిన తర్వాత కూడా"లోపల ఫైల్ కదలాలి","టేబుల్ క్లియర్ కావాలి","వెంటనే రిజిస్ట్రేషన్ పూర్తి కావాలి" అనే పేర్లతో అదనపు మొత్తాలు తీసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెద్ద విలువైన రిజిస్ట్రేషన్లలో ఈ మొత్తం మరింత ఎక్కువవుతుందన్న అభిప్రాయం రియల్ ఎస్టేట్ వర్గాల్లో ఉంది.డాక్యుమెంట్ రైటర్లకు కేంద్రంగా కార్యాలయం మారిందన్న విమర్శకు ప్రధాన కారణం వారే ముందుగా ధరలు నిర్ణయించడం, పత్రాల సరైనతపై తామే తుది అభిప్రాయం చెప్పడం, అధికారిక ప్రక్రియ ఎలా సాగాలో తమదైన మార్గంలో నడిపించడం. కొన్నిసార్లు పత్రాలు పూర్తిగా ఉన్నా"ఇంకో డాక్యుమెంట్ కావాలి","పాత రిజిస్ట్రేషన్ కాపీ కావాలి","సర్వే క్లారిటీ లేదు", "లింక్ డాక్యుమెంట్ సరిచేయాలి" అంటూ భయపెట్టి, తర్వాత అదనపు ఛార్జీలు జోడిస్తున్నారని చెబుతున్నారు. భూమి



అమ్మేవారికి ఒక లెక్క, కొనేవారికి మరో లెక్క చెప్పి మధ్యలో తమకోసం వేరు మొత్తాన్ని నిర్ణయిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.కార్యాలయం లోపల అధికారులపై, సిబ్బందిపై కూడా అనుమానాలు పెరుగుతున్నాయి. కొందరి ఫైళ్లు వేగంగా పూర్తవుతుంటే, మరికొన్ని ఫైళ్లు చిన్న చిన్న అభ్యంతరాలతో పెండింగ్‌లో పడుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. ఒకే రకమైన పత్రాలతో వచ్చిన వారిలో ఒకరి పని గంటల్లో పూర్తవుతుంటే, మరొకరిని తిరిగి రావాలని చెప్పడం, తర్వాత మధ్యవర్తి ద్వారా వెళ్తే అదే పని త్వరగా పూర్తవడం ప్రశ్నలు రేకెత్తిస్తోంది. ఫైల్ ఒక టేబుల్ నుంచి మరో టేబుల్‌కు వెళ్లే ప్రతి దశలో ఆలస్యం, బయట ఉన్న వ్యక్తుల జోక్యంతో ఒక్కసారిగా వేగం పెరగడం అనుమానాలకు తావిస్తోంది. కొంతమంది సిబ్బంది నేరుగా మాట్లాడకపోయినా, కార్యాలయం బయట ఉన్న మధ్యవర్తుల ద్వారా సంకేతాలు వెళ్తున్నాయన్న అభిప్రాయం స్థానికంగా వ్యక్తమవుతోంది. "ఈ ఫైల్‌లో లోపం ఉంది","అధికారికంగా ఇంకా పరిశీలన కావాలి","సర్వే మ్యాప్ సరిపోలడం లేదు" వంటి అభ్యంతరాలు ముందుగా వినిపించి, అదే సమస్యకు బయట ఉన్న డాక్యుమెంట్ రైటర్ దగ్గర వెంటనే పరిష్కారం దొరుకుతుందన్న ఫిర్యాదులు ఉన్నాయి. దీంతో డాక్యుమెంట్ రైటర్లు కేవలం పత్రాలు తయారు చేసే వ్యక్తులు మాత్రమే కాకుండా, మొత్తం ప్రక్రియను నియంత్రించే స్థాయికి చేరారన్న విమర్శలు వస్తున్నాయి.భూముల రికార్డుల విషయంలో కూడా పలు అనుమానాలు ఉన్నాయి. పాత సర్వే నంబర్లు, కొత్త లేఅవుట్లు, రెవెన్యూ రికార్డుల్లో మార్పులు, అనుమతులేని వెంచర్లను ఆధారంగా చేసుకొని తప్పుడు సర్వే నంబర్లతో నమోదులు జరిగాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకే భూమిని వేర్వేరు వివరాలతో చూపించి తర్వాత వివాదాలు వచ్చిన సందర్భాలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా 22ఏ జాబితాలో ఉన్న భూములు, కోర్టు వివాదాల్లో ఉన్న స్థలాలు, వారసత్వ క్లారిటీ లేని ఆస్తుల విషయంలో పత్రాల పరిశీలన మరింత కఠినంగా ఉండాల్సి ఉన్నా, మధ్యవర్తుల జోక్యం కారణంగా సాధారణ ప్రజలు అసలు పరిస్థితి తెలుసుకోకుండా ముందుకు వెళ్తున్నారని అంటున్నారు.గతంలో రాష్ట్రవ్యాప్తంగా ఏసీబీ తనిఖీల్లో అనధికార నగదు, అసంపూర్ణ రికార్డులు, అధికారేతర వ్యక్తుల సంచారం బయటపడిన నేపథ్యంలో మధురవాడ కార్యాలయం మళ్లీ పూర్తి స్థాయిలో పరిశీలనకు లోనైతే, డాక్యుమెంట్ రైటర్ల ఆధిపత్యం ఎంత వరకు విస్తరించిందో, ఫైళ్ల కదలికలో వారి ప్రభావం ఎంత ఉందో, అధికారుల-మధ్యవర్తుల అనుసంధానం ఏ స్థాయిలో ఉందో స్పష్టమయ్యే అవకాశముందని స్థానికంగా చర్చ జరుగుతోంది.ప్రస్తుతం ప్రజల్లో వినిపిస్తున్న ప్రధాన డిమాండ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ప్రభుత్వ సేవా కేంద్రంగానే ఉండాలి గానీ, డాక్యుమెంట్ రైటర్ల ఆధిపత్య కేంద్రంగా మారకూడదు. ప్రతి దశ ప్రజలకు స్పష్టంగా కనిపించేలా డిజిటల్ ట్రాకింగ్ ఉండాలి. అధికారిక ఫీజులు పెద్దగా ప్రదర్శించాలి. కార్యాలయం వెలుపల అనధికార బ్రోకర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రతి సర్వే నంబర్ రెవెన్యూ ధృవీకరణ తర్వాతే ముందుకు వెళ్లేలా వ్యవస్థ బలోపేతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.ఇప్పటికైనా ఏసీబీ అధికారులు కార్యాలయంలో జరుగుతున్న ప్రతి కదలికపై ప్రత్యేక నిఘా పెట్టి, రిజిస్ట్రేషన్ అధికారులు-సిబ్బంది-మధ్యవర్తుల మధ్య ఉన్న అనధికార సంబంధాలపై దృష్టి సారించి, ఫైళ్ల కదలిక, నగదు లావాదేవీలు, అధికారేతర వ్యక్తుల ప్రవేశం, టేబుల్ వారీగా జరుగుతున్న వ్యవహారాలపై లోతుగా పరిశీలించి వారి ఆటకు పూర్తిగా చెక్ పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. పారదర్శక వ్యవస్థ అమలు చేసి, ప్రభుత్వ కార్యాలయం మీద మళ్లీ ప్రజల్లో నమ్మకం పెంచాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది.

## ఉద్యోగం పేరిట మోసం: ఇద్దరికి జైలు శిక్ష

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**



జీవీఎంసీలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసం చేసిన ఇద్దరు వ్యక్తులను టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. వివరాల్లోకి వెళితే పాల్తేటి శివకుమార్ అనే వ్యక్తికి రంది గోపాలకృష్ణ, గొర్లె వీర్రాజు అనే ఇద్దరూ వ్యక్తులు జీవీఎంసీలో సూపర్వైజర్ ఉద్యోగం ఖాళీగా ఉందంటూ నమ్మబలించారు. దింతో శివకుమార్ వద్ద రూ.5 లక్షలు నగదును కూడా తీసుకున్నారు. కొన్ని రోజులకు శివకుమార్ మోసపోయానని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. టూటౌన్ సీఐ వీవీసీఎం ఎర్రం నాయుడు కేసును దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా జీవీఎంసీలో ఎటువంటి ఉద్యోగాలు లేవని తేలింది. ఈ మేరకు గోపాలకృష్ణ, వీర్రాజు లను పోలీసులు కోర్టులోని ప్రవేశ పెట్టడంతో రెండోవ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఎస్.వరలక్ష్మి వీరిద్దరికి రెండు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష, రూ.5000 నగదును జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. కేసులో కోర్టుకు సాక్షాధారాలు సమర్పించి,నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.ప్రమీల, సీఐ ఎర్రం నాయుడు, కోర్టు కానిస్టేబుల్ ఏ.మురళి లను పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ప్రత్యేకంగా అభినందించారు.

## భారతి స్కూల్‌లో స్పెల్బీ పోటీలు

**ఆరిలోవ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**




ఆరిలోవ భారతి ఇంగ్లీష్ మీడియం స్కూలులో విద్యార్థులు స్పెల్లింగ్ నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యముతో మంగళవారం స్పెల్బీ పోటీలు ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని పాఠశాలలోని వివిధ తరగతుల విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. ఈ పోటీలు సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమైనవి ఇంగ్లీషు భాషపై పట్టు ఎంతగానో సాధించేందుకు కొత్త పదాలను నేర్చుకునేందుకు 3 పోటీలు చాలా ఉపయోగపడ్డాయి.జూనియర్ సీనియర్ విభాగాలలో తప్పులు లేకుండా పలికే విజేత విజేతలగా నిలిచారు. పాఠశాల ప్రిన్సిపాల్ విజేతలను అభినందిస్తూ ఇటువంటి పోటీలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా వారి భాషా పరిజ్ఞానాన్ని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా వారి భాషా పరిజ్ఞానాన్ని మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు చివరిగా విజేతలకు బహుమతులు మరియు ప్రశంస పత్రాలను అందజేశారు. జూనియర్స్ లో మొదటి బహుమతి ఆయాత్ పాత్మ 5వ తరగతి రెండవ బహుమతి విక్రాంత్ ప్రభువు నాలుగో తరగతి మూడవ బహుమతి విష్ణువర్ధన్ నాలుగో తరగతి మరియు సీనియర్స్లో మొదటి బహుమతి అండ్ రేణుక రెండవ బహుమతి ఎం వి తనుజ్ మూడవ బహుమతి ఎం .డి న్యుమన్ అక్టర్ అని ఎంవి రావు తెలిపారు.

## ఆరోగ్యమే అసలైన సంపద

**- నిరాశ్రయులకు ఉచితవైద్యసేవలు - ఆపరేషన్ జ్యోతిర్గమయ కార్యక్రమంలో సీపీ శంఖబ్రత బాగ్చి**

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**






విశాఖ నగరంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నిరాశ్రయులు, వెనుకబడిన వర్గాల కోసం ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రాత బాగ్చి ఆధ్వర్యంలో కొనసాగుతున్న"ఆపరేషన్ జ్యోతిర్గమయ్"లో భాగంగా లక్ష్మీ గాయత్రి వెల్ఫేర్ సొసైటీ, లక్ష్మీ గాయత్రి హాస్పిటల్స్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి.ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని జివిఎంసి నిరాశ్రయ శరణాలయం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌లో నిరాశ్రయులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేశారు. అలాగే ఆహార పదార్థాలు, నిత్యావసర సరుకులను పోలీసు కమిషనర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ, ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య దినోత్సవ థీమ్"స్టాండ్ విత్ సైన్స్ - హెల్త్ ఫర్ ఆల్" అని గుర్తుచేశారు. ఆరోగ్యానికి సంబంధించిన




అపోహలు, సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు సమాచారాన్ని నమ్మకుండా, అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు నిపుణులైన వైద్యులను మాత్రమే సంప్రదించాలని సూచించారు.వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణకూ సమాన ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన అన్నారు. కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో కొత్త రకాల వ్యాధులు విస్తరించే ప్రమాదం ఉందని, అందువల్ల ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.లక్ష్మీ గాయత్రి హాస్పిటల్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రతి నెలా నిర్వహిస్తూ మరింత మందికి వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పోలీసు అధికారులు, వైద్య సిబ్బంది, సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌పై ఉక్కుపాదం..!

*- ఎన్‌సీబీతో నగర పోలీసుల సమన్వయం - మాదకద్రవ్యాల మూలాలపై సంయుక్త నిఘా*

*- డ్రగ్స్ కింగ్‌పిన్లపై ఉమ్మడి దాడులకు సిద్ధం - విశాఖలో డ్రగ్స్ చక్రం చెరిపేయడానికి కార్యాచరణ*

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**




విశాఖపట్నం నగరంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసు యంత్రాంగం మరింత కట్టుదిట్టమైన చర్యలకు సిద్ధమైంది. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో అధికారులతో కలిసి నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి సమన్వయ సమావేశం నిర్వహించి, డ్రగ్స్ నియంత్రణలో సంయుక్త కార్యాచరణపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. సమావేశంలో నగరానికి చేరుతున్న సింథటిక్, సెమీ సింథటిక్ మాదకద్రవ్యాల సరఫరా మార్గాలు, వాటి వెనుక ఉన్న కీలక నెట్వర్కులు, కింగ్‌పిన్ల గుర్తింపు, అరెస్టులపై విస్తృతంగా చర్చించారు.నగర పోలీసు కమిషనరేట్ సమావేశ మందిరంలో మంగళవారం సాయంత్రం జరిగిన ఈ సమీక్షలో ఇటీవల దేశవ్యాప్తంగా పెరుగుతున్న డ్రగ్స్ చలామణి పరిస్థితులను విశ్లేషించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువతను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న సరఫరా మార్గాలను అడ్డుకోవాలంటే స్థానిక స్థాయిలో గూఢచారి వ్యవస్థను బలోపేతం చేయాలని నిర్ణయించారు. నగర పరిధిలో ఇప్పటికే నమోదైన కేసుల దర్యాప్తు వివరాలు, అందులో బయటపడిన సరఫరా గొలుసులు, ఇతర రాష్ట్రాలతో ఉన్న అనుసంధానాలపై అధికారులు అభిప్రాయాలు పంచుకున్నారు.డ్రగ్స్ సరఫరాలో కీలక పాత్ర పోషిస్తున్న మధ్యవర్తులు, రవాణా మార్గాలు, ఆన్‌లైన్ కమ్యూనికేషన్ ఆధారంగా నడుస్తున్న నెట్‌వర్కులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కమిషనర్ ఆదేశించినట్టు తెలిసింది. ముఖ్యంగా చిన్న పరిమాణాల్లో సరఫరా చేసి పెద్ద నెట్‌వర్క్‌ను దాచిపెట్టే పద్ధతులపై ప్రత్యేక మానిటరింగ్ అవసరమని పేర్కొన్నారు. డ్రగ్స్ కేసుల్లో అరెస్టయిన వారి కాల్ డేటా, ఆర్థిక లావాదేవీలు, బ్యాంకింగ్ లింకుల ఆధారంగా మూలాలకు చేరుకోవాలని సూచించారు. విశాఖ సిటీ పోలీస్ అధికారులు, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ప్రతినిధులతో కలిసి భవిష్యత్తులో సంయుక్త దాడులు, ఆకస్మిక తనిఖీలు, అనుమానిత ప్రాంతాలపై ప్రత్యేక నిఘా కొనసాగించేందుకు కార్యాచరణ రూపొందించారు. నగరంలోని విద్యాసంస్థలు, హాస్టళ్లు, పబ్‌లు, రవాణా కేంద్రాలు, తీరప్రాంతాలపై మరింత పర్యవేక్షణ పెంచే అంశం కూడా చర్చకు వచ్చినట్టు సమాచారం.సమావేశంలో డీసీపీ1 మణికంఠ , డీసీపీ2 మేరీ ప్రశాంతి, అదనపు డీసీపీలు, ఏసీపీలు, సీఐలు, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు. నగరంలో డ్రగ్స్ నిర్మూలనను కేవలం కేసుల నమోదుతో పరిమితం చేయకుండా, సరఫరా మూలాలనే పూర్తిగా నిర్వీర్యం చేయాలనే లక్ష్యంతో అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు.

## పోలీస్ కమిషనర్ మర్యాదపూర్వకంగా కలిసిన బీసెట్టి ప్రసాద్

**విశాఖపట్నం, ఏప్రిల్ 7, (ప్రభాతవార్త)**



విశాఖ నగర శాంతి భద్రత పై ప్రత్యేక శ్రద్ధ వహించడమే కాకుండా, ఫ్రెండ్లీ పోలీస్ కి నిజమైన నిర్వచనం అందిస్తున్న విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి సేవలు ఆదర్శనీయమని బి శెట్టి ప్రసాద్ కొనియాడారు. మంగళవారం సిపిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ప్రతి ఒక్కరితో స్నేహభావంగా ఉండే పోలీస్ కమిషనర్ బాగ్చి విశాఖపట్నం ప్రజలకు అతి తక్కువ కాలంలోనే ఎంతో చేరువయ్యారన్నారు. పోలీస్ శాఖలో ప్రతి విభాగాన్ని పటిష్టం చేస్తూ ప్రజలకు రక్షణ కల్పించడంలో ప్రత్యేక గుర్తింపు ఆయనకు వరించింది అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ నేటి యువత ఇటువంటి ఆఫీసర్లను ఆదర్శంగా తీసుకోవాలని బీసెట్టి ప్రసాద్ ఈ సందర్భంగా తెలిపారు.

## ఆరోగ్య అవగాహన ర్యాలీతో సందడి

## :సమత కళాశాలలో ఘనంగా ఆరోగ్య దినోత్సవం

**(విశాఖపట్నం ప్రభాతవార్త)**




ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఎంవీపీ కాలనీలోని సమతా కళాశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వి. బాలమోహన్ దాస్ హాజరై ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విశిష్ట అతిథిగా టి.వి. కృష్ణ పాల్గొని విద్యార్థులు ఆరోగ్యకరమైన అలవాట్లు అలవరుచుకోవాలని సూచించారు. కళాశాల డీన్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్. విజయ రవీంద్ర మాట్లాడుతూ ఆరోగ్యంపై శ్రద్ధతోనే మంచి భవిష్యత్తు సాధ్యమని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన ఆరోగ్య అవగాహన ర్యాలీ ఆకట్టుకుంది. కళాశాల న్యూట్రిషన్ విభాగం ఆధ్వర్యంలో న్యూట్రిషన్ స్టాల్, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు.శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సూచనలు విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ , డైరెక్టర్ డాక్టర్ ఎస్. శారాబంది, వైస్ ప్రిన్సిపాల్ బి. శిల్ప, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## హైకోర్టు తీర్పు అమలు చేయాలి...

### తాత్కాలిక ఉద్యోగులకు న్యాయం చేయాలి

అచ్చుతాపురం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

దశాబ్దాలుగా తాత్కాలిక ప్రాతిపదికపై తక్కువ వేతనాలతో ఉద్యోగులతో పని చేయించడం శ్రమ దోపిడీకి సమానమని వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చోడిపల్లి అప్పారావు పేర్కొన్నారు. తెలుగు గంగ ప్రాజెక్టు, మున్సిపల్ శాఖల్లో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని గౌరవ ఏపీ హైకోర్టు డివిజన్ బెంచ్ న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ సులేందు సామంతతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పును వైఎస్సార్ టీయూసీ స్వాగతించింది. తాత్కాలిక ఉద్యోగులతో రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగానే పని చేయించు కుంటూ తక్కువ వేతనాలు చెల్లించడం పట్ల హైకోర్టు తీవ్రంగా స్పందించింది. తాత్కాలికంగా దశాబ్దాల పాటు పనిచేసిన ఉద్యోగులను క్రమబద్ధీకరించాలన్న వారి అభ్యర్థనను తిరస్కరించిన ఏపీఏటీ ఉత్తర్వులను సవాలు చేస్తూ తెలుగు గంగ ప్రాజెక్టు, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలువురు ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యాలపై విచారణ జరిపిన ధర్మాసనం పిటిషనర్లకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న దాదాపు 3 లక్షల ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, వివిధ శాఖలు మరియు పథకాలలో పనిచేస్తున్న లక్ష మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, అలాగే సుమారు 40 వేల ఎన్ఎంఆర్, కంటింజెంట్, పార్ట్‌టైమ్, డైలీవేజ్, హాస్టల్ డైలీవేజ్ ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. రెగ్యులరైజేషన్ జరిగే వరకు వారికి రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, సౌకర్యాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, వెలుగు వీవోఏలు, మెప్మా ఆర్పీలు, గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను కూడా నామమాత్రపు వేతనాలతో పనిచేయించడాన్ని ఖండించారు. వీరందరినీ కూడా రెగ్యులరైజ్ చేసి, సమాన వేతనాలు ఇవ్వాలని వైఎస్సార్" టీయూసీ" డిమాండ్ చేసింది.

## "గ్రామ పాలనలో బంగారు అధ్యాయం...

### సర్పంచుల సేవలకు ఘన గౌరవం"

అచ్చుతాపురం ఏప్రిల్ 7, ప్రభాతవార్త



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం అచ్చుతాపురంలో నిర్వహించిన అభినందన సభ రాజకీయంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మునగపాక, అచ్యుతాపురం మండలాలకు చెందిన జడ్పిటిసిలు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో గ్రామ స్థాయిలో సంక్షేమ పాలనను బలోపేతం చేస్తూ, అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేసి ఐదు సంవత్సరాల పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సర్పంచులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. దుప్పుతూరు మాజీ సర్పంచ్ శంకర్రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సభ గ్రామ నాయకత్వానికి గౌరవం చాటింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్ఆర్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ సర్పంచులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఆయన మాట్లాడుతూ, జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో గ్రామ సచివాలయ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్లు వంటి విప్లవాత్మక కార్యక్రమాలు గ్రామీణ జీవన విధానాన్ని పూర్తిగా మార్చాయని అన్నారు. ప్రజల గుండెల్లో చోటు సంపాదించిన ఈ పాలనను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అచ్చుతాపురం జడ్పిటిసి లాలం రాంబాబు మాట్లాడుతూ, గ్రామ స్థాయి నాయకత్వమే పార్టీకి అసలైన బలమని, సర్పంచులు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేసిన తీరు ఆదర్శప్రాయమని కొనియాడారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే నిబద్ధతతో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అచ్చుతాపురం, మునగపాక మండలాల జడ్పిటిసిలు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, రెండు మండలాల నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని సభను విజయవంతం చేశారు.

## అమెరికా దిగ్బంధనంపై సీపీఎం ఆగ్రహం

### క్యూబా కోసం అచ్యుతాపురం ముందడుగు

అచ్యుతాపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురంలో క్యూబా దేశానికి మద్దతుగా మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించబడింది. అమెరికా విధిస్తున్న ఆర్థిక దిగ్బంధనం కారణంగా క్యూబా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, వారికి తోడ్పాటుగా ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ, దశాబ్దాలుగా కొనసాగుతున్న ఆర్థిక ఆంక్షలు క్యూబా ప్రజల జీవన ప్రమాణాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. అంతర్జాతీయ సమాజం, ఐక్యరాజ్య సమితి సూచనలను పట్టించుకోకుండా అమెరికా సామ్రాజ్యవాద ధోరణితో వ్యవహరించడం అమా నుషమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆహారం, మందులు వంటి ప్రాథమిక అవసరాలకూ అడ్డంకులు సృష్టించడం ప్రపంచ శాంతికి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రపంచానికి వైద్య సేవలు అందించడంలో ముం దుండే క్యూబా దేశం నేడు కష్టకాలాన్ని ఎదుర్కొంటోందని, అలాంటి సమయంలో ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో అండగా నిలవాలని కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. అచ్యుతాపురం ప్రజలు స్పందించి విరాళాలు అందించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కన్వీనర్ ఆర్. రాము, మండల కమిటీ సభ్యులు కూండ్రపు సోమునాయుడు, సీనియర్ నాయకులు కర్రి అప్పారావు, చేపల తాతయ్యలు, కదారి అప్పారావు, రొంగలి లక్ష్మి, కాసులమ్మ, సదాశివ తదితరులు పాల్గొన్నారు. వీధి వీధి తిరుగుతూ విరాళాలు సేకరించగా, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొని తమవంతు సహాయాన్ని అందించారు.

## అన్నా క్యాంటీన్ సందర్శించిన ప్రగడ నాగేశ్వరరావు...

### భోజనం చేస్తున్న వారితో సౌకర్యాలపై మాట్లాడుతున్న ప్రగడ నాగేశ్వరరావు

ఎలమంచిలి ఏప్రిల్ 07 ప్రభాతవార్త



పట్టణంలోని అన్నా క్యాంటీన్‌ను రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. అక్కడ భోజనం చేస్తున్న వారితో మాట్లాడుతూ అన్న క్యాంటీన్లో భోజనం వసతి సౌకర్యాలపై ఆరా తీశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలకు కడుపునిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో స్వర్గీయ నందమూరి తారకరామారావు పేరుతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసి పేద ప్రజలకు ఐదు రూపాయలతో కడుపు నింపుతున్నారని త్వరలోనే ఎలమంచిలి నియోజవర్గంలో మరో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు ప్రభుత్వం ముందుకు వస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అందించాలని ఉద్దేశంతో ఈ కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొర్ల శివన్నారాయణ మూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు కోటారు సాంబశివరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దాడి రమేష్, క్లస్టర్ ఇంచార్జిలు బొద్దపు శ్రీనివాసరావు, కరణం రవికుమార్, తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు దంట్ల వెంకటస్వామి, పందూరి శ్రీనివాసరావు, గొర్లె బాబురావు, బోద్దపు నాగేశ్వరరావు, కరెడ్ల మల్లికార్జునరావు, పిల్ల గంగాధర్, కర్రీ వెంకటస్వామి, బొద్దపు అశోక్ పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో వార్డులు విభజనపై సమావేశమైన ఎమ్మెల్యే సుందరపు, ప్రగడ నాగేశ్వరరావు..



ఎలమంచిలి ఏప్రిల్ 07, ప్రభాతవార్త

పట్టణంలోని మున్సిపల్ కార్యాల యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు 25 వార్డుల నుండి 32 వార్డులకు పెంపు దిశగా ఎలమంచిలి మున్సిపాలిటీ అధికారులు కార్యాచరణను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, బిజెపి నాయకులు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు రెవెన్యూ సిబ్బంది టౌన్ ప్లానింగ్ సిబ్బందితో సమావేశ మయ్యారు. మున్సిపాలిటీలో ప్రస్తుతం ఉన్న 25 వార్డు నుండి 32 వార్డులను విభజించే ప్రక్రియలో భాగంగా ఏ వార్డును ఎంతవరకు సరిహద్దులు నిర్ణయించారు. వీడియో ద్వారా మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు ఎమ్మెల్యేకు నాయకులకు పూర్తి స్థాయిలో విశ్లేషించారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ ప్రతి వార్డులోనూ



సరి సమాన సంఖ్యలో ఓటర్లు ఉండే విధంగా హద్దులతో పూర్తిస్థాయిలో ప్రక్రియ చేపట్టాలని అధికారులకు సూచించారు. జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బోద్దపు శ్రీనివాసరావు, తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లె శివన్నారాయణ మూర్తి, పిఎసిఎస్ చైర్మన్ గోపి,జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, కర్రీ ఝాన్సీ, కొటారు నరేష్, పిట్టా శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కోటారు సాంబశివరావు, కరణం రవికుమార్, దాడి రమేష్,ఆడారి రమణబాబు, దంట్ల వెంకటస్వామి, బోద్దపు శ్రీనివాసరావు, పండూరి శ్రీనివాసరావు, గొర్లె బాబురావు, బొద్దపు నాగేశ్వరరావు, కర్రీ వెంకటస్వామి, బిజెపి నాయకులు, పిట్టా దాసుబాబు, మల్ల కొండబాబు,నక్కా శివశంకర్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి రెవెన్యూ అధికారి సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో విద్యార్థులు, పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా విజ్ఞప్తి

అనకాపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



పరీక్షలు ముగిసి వేసవి సెలవులు ప్రారంభం కానున్న నేపథ్యంలో, విద్యార్థులు, చిన్న పిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా ఉంచాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కోరారు. సెలవుల్లో సరదా కోసం పిల్లలు ప్రమాదకరమైన జలాశయాల వద్దకు వెళ్లకుండా చూడటం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో పలు కీలక సూచనలు జారీ చేశారు. పిల్లలు సరదాగా ఈత కొట్టడానికి లేదా స్నానాల కోసం సమీపంలోని చెరువులు, బావులు, కాలువలు, సముద్ర తీరం నీటి కుంటల వద్దకు వెళ్లే అవకాశం ఉంటుంది. నీటి లోతు తెలియక, ప్రవాహ వేగానికి లోనై ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయే ముప్పు ఉంది. కాబట్టి తల్లిదండ్రులు పిల్లలను ఒంటరిగా అటువైపు వెళ్లనివ్వకూడదు అని సూచించారు. పిల్లలు ఇంటి వద్ద ఉన్న సమయంలో వారు ఎక్కడికి వెళ్తున్నారు, ఎవరితో ఉంటున్నారు అనే విషయాలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. ముఖ్యంగా మధ్యాహ్నం వేళల్లో పిల్లలు బయటకు వెళ్ల కుండా ఇళ్లలోనే ఉండేలా జాగ్రత్త పడాలి. జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటుంది, ప్రజలు కూడా సహకరించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఏదైనా అత్యవసర పరిస్థితిలో ప్రమాదం సంభవిస్తే వెంటనే డయల్ 100/112 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కొరుప్రోలు గ్రామంలో ఈ శ్రమ్ కార్డులు పంపిణీ

ఎస్.రాయవరం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



మండలంలో కొరుప్రోలు గ్రామంలో మంగళవారం ఈ శ్రమ్ కార్డులను తాజా మాజీ ఎంపిపి కే.వెంకటలక్ష్మి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పింఛన్ పథకం కార్మికులు, చిరు వ్యాపారులకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. ఈ పథకములలో చేరిన వారికి 60 సంవత్సరాలు దాటిన తర్వాత నెలవారి పెన్షన్ రూపంలో మీకు అందుతుందని, లబ్ధిదారులు ప్రీమియం నెలకు 55 రూపాయలు నుండి 200 రూపాయల వరకు వయసును బట్టి చెల్లించి ఈ పథకంలో చేరవచ్చునన్నారు. దగ్గరలో ఉన్న సిఎస్సి లేదా మీసేవ ద్వారా అప్లై చేసుకోవచ్చు అన్నారు. కార్మికులు ఈ పథకమును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టా సుధాకర్, పిఎసిఎస్ అధ్యక్షులు గుర్రం రామకృష్ణ, లేబర్ ఆఫీసర్ బాలకృష్ణ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయంకు విరాళములు

(ఎస్ రాయవర ప్రభాతవార్త)



మండలంలోని పెనుగొల్లు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణం కొరకు కీర్తిశేషులు కలిగట్ల రామ గోవిందం జ్ఞాపకార్థం 50వేల రూపాయలు విరాళం ధర్మావరం గ్రామానికి చెందిన సియ్యాధుల అచ్యుత్ కుమార్ (నాని) చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కలిగట్ల సతీష్ తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బండి నాగేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు వెంకటరత్నం (బాబి) కొవ్వూరు చిన్న సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సాగుకు అండగా వంద రోజులు ప్రణాళిక..

### జలధార...జల హారతిలో పనులు గుర్తింపు

గొలుగొండ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



సాగునీటి సంఘాల ద్వారా వ్యవసాయ రంగాన్ని పూర్తిస్థాయిలో ఆధునీకరించే విధంగా 100 రోజులు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు అన్నారు. మండలంలో ఉన్న సాగునీటి సంఘాల చైర్మన్ వైస్ చైర్మన్ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో నేను మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జలధార జల హారతి కార్యక్రమంలో భాగంగా వంద రోజులు ప్రణాళిక తయారు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ వందరోజుల కార్యక్రమంలో 2026 27 సంవత్సరానికి ప్రస్తుత ఎన్ ఆర్ జి ఎస్ నిధుల నుండి తదుపరి విజి బీ రాంజీ చెరువుల అభివృద్ధి కాలువల ఆధునీకరణ లకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. వంద రోజుల్లో పూర్తయ్యే పనులను గుర్తించి తగిన ఇష్టమేట్ సిద్ధం చేసి పనులు ప్రతిపాదించాలని సూచించారు. సాగునీరు ఎక్కడ వృధా కాకుండా నీరు పంట పొలాలకు చేరే విధంగా ఈ ప్రణాళిక ఉండాలని తగిన బడ్జెట్‌తో ప్రణాళిక పక్కాగా రూపొందించాలన్నారు. ఈ సమావేశం లో ఇరిగేషన్ శాఖ సిబ్బంది, సాగునీటి సంఘాల చైర్మన్లు, పిఎసిఎస్ అధ్యక్షులు చిటికెల సాంబమూర్తి, మాజీ సర్పంచులు ఆదపురెడ్డి గోపాలకృష్ణ, తుపాకి డాం చైర్మన్ రాయపరెడ్డి నాగేశ్వరరావు, విప్పలపాలెం హైకోర్టు చైర్మన్ గొర్లి సత్యనారాయణ, ఈపిఓ సూర్యప్రభ, సంగాల డైరెక్టర్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యం కోసం కలిసికట్టుగా పని చేద్దాం..

### డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ ఎస్తేరు రాణి



గొలుగొండ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

ప్రభుత్వ లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రజా ఆరోగ్య కోసం కలిసికట్టుగా పాటుపడతామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ ఎస్తేరు రాణి సిబ్బందికి సూచించారు. గొలుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొని అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న అధినాతన వైద్య రంగంలో ప్రజల ఆరోగ్యానికి ప్రాముఖ్యత కల్పించాలని, అందుకు అనుగుణంగానే సిబ్బంది స్థానిక పరిస్థితులను మలుచుకోవాలన్నారు. విజ్ఞానానికి అండగా నిలిచి ప్రజల ఆరోగ్యం కోసం పాటుపడతామన్నారు. అలాగే స్థానిక సిబ్బంది పనితీరు అందుతున్న వైద్య సదుపాయం, ఓపి నమోదు, మందుల లభ్యత, సిబ్బంది హాజరు, గ్రామాల్లో అందుతున్న సేవలు, ఆశా వర్కర్ల పనితీరు అంశాలపై సమీక్ష జరిపారు. కార్యక్రమంలో వైద్య అధికారులు డా.శ్యామ్ కుమార్, డాక్టర్ కీర్తి, సూపర్వైజర్ ఫకీర్ నాయుడు, ఏఎన్ఎంలు, సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో 'నెట్ జీరో హెల్తీ క్యాంపస్ కార్యక్రమాలు

### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి, ఏప్రిల్ 7,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో 'నెట్ జీరో హెల్తీ క్యాంపస్' అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిందని, అందులో భాగంగా జిల్లాలో 20 కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలలో ఈ కార్యక్రమాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించినట్లుగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాల ప్రిన్సిపాల్స్, సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హాస్టళ్లలో వ్యర్థాల నిర్వహణను మెరుగుపరచడం 'జీరో వేస్ట్' (వ్యర్థాలు లేకుండా చేయడం) లక్ష్యంగా పెట్టుకోవాలని కె.వి బిజీ ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. ఇప్పటికే కొన్ని చోట్ల కంపోస్ట్ పిట్లు, సోక్ పిట్లు, కిచెన్ గార్డెన్స్ వంటి పనులు ప్రారంభమయ్యాయని, జూన్ 2026 నుండి జూలై 2027 మధ్యలో ఈ పనులన్నీ పూర్తి చేసి, క్యాంపస్‌లను 'నెట్ జీరో'గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ శాఖ, జిల్లా అధికారులు కెజిబివి పాఠశాలల ప్రిన్సిపాళ్లు కీలక పాత్ర పోషించాలన్నారు. కిచెన్ వ్యర్థాల నుండి ఎరువును తయారు చేసేలా డీకంపోజింగ్ యూనిట్లు చెత్త సేకరణకు టూ-బిన్ విధానాన్ని అమలు చేయ దం, వర్షపు నీటి సంరక్షణ ద్వారా భూగర్భ జలాలను రీఛార్జ్ చేయడం మురుగు నీటి నిర్వహణకు సోక్ పిట్స్ ఏర్పాటు చేయడం, విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు, పరిశుభ్రమైన వంటశాలలు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించడం అంటే అంశాలపై సమీక్షించారు. సౌరశక్తి వినియోగం , నీటి సంరక్షణ కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా ఉండనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సమగ్ర శిక్ష జి సి డి వో, ఏ ఎస్ డి జమీమా, డిహెచ్ఓ ఏ రాజశేఖరమ్, సోషల్ ఫారెస్ట్ డీఎఫ్ ఓ సోమ సుందరన్, కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాల ప్రిన్సిపాల్స్, సమగ్ర శిక్ష డిఈ లు సుబ్బలక్ష్మి, గణేష్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.






## సీఎం రమేష్‌ను కలిసిన యూనిట్ ఇంచార్జ్ అందుకూరి ప్రసాద్

(రాంబిల్లి ఏప్రిల్ 07 ప్రభాతవార్త)



రాంబిల్లి మండలం మూలజంప గ్రామానికి చెందిన టిడిపి యూనిట్ ఇంచార్జ్ అందుకూరి ప్రసాద్ అనకాపల్లి క్యాంప్ కార్యాలయం నందు పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ ని పలు అభివృద్ధి పనులపై కలిసి వినతి పత్రం అందజేశారు, మూలజంప గ్రామంలో ఎస్సీ కాలనీ మరియు గొల్ల వీధికి తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో ఒక బోరు మరియు వాటర్ ట్యాంక్ మంజూరు చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకునే విధంగా రజకులకు ఒక సామాజిక భవనాన్ని మంజూరు చేయాలని, గ్రామ ప్రజల సహకారంతో నిర్మిస్తున్నటువంటి శివాలయం మండపానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు, వినతి పత్రం తీసుకున్న సీఎం రమేష్ సానుకూలంగా స్పందించి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కూడా పాల్గొన్నారు.

## అనకాపల్లిలో వడగళ్లతో భారీ వర్షం

### నేలకొరిగిన భారీ హోర్డింగ్లు -అంధకారంలో అనకాపల్లి పట్టణం -స్తంభించిన జనజీవనం

అనకాపల్లి రూరల్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



అనకాపల్లిలో మంగళవారం సాయంత్రం భారీ ఈదురు గాలులతో వడగళ్లతో కూడిన భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు అధిక ఉష్ణోగ్రతతో ఉన్న వాతావరణం మధ్యాహ్నం మూడు గంటల నుండి ఉన్నపలంగా మేఘాల కొమ్ముకొని వాతా వరణం చల్లబడి ఈదురు గాలులతో వడగల్లుతో కూడిన వర్షం కురిసింది. దీంతో పట్నంలో ఉన్న భారీ హోర్డింగులు నేలకొరిగాయి. విద్యుత్తుకు అంతరాయం ఏర్పడింది. స్థానిక రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వర్షం నీరు భారీగా చేరడంతో చోడవరం అనకాపల్లి వెళ్లే మార్గంలో వాహనాలకు అంతరాయం ఏర్పడింది. లక్ష్మీదేవి పేట రైల్వే ట్రాక్‌పై నుండి వాహనాలు రాకపోకలు సాగించడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. పట్నంలోని విద్యుత్తుకు అంతరాయం కలగడంతో అంధకారం నెలకొంది. వ్యాపార సంస్థలన్నీ మూతపడ్డాయి. జనజీవనం స్తంభించింది.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు



అనకాపల్లి ఏప్రిల్ 7 ప్రభాతవార్త

ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా అనకాపల్లి పూడిమడక రోడ్‌లో వున్న సూర్య తేజ హెల్త్ కేర్ అధినేత భీమరశెట్టి మాణిక్య రత్నం ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో న్యూరో సర్జన్ డాక్టర్ ఎం.జగదీష్, హెడ్ నెక్ సర్జరీ, అంకలజిస్ట్ డాక్టర్ కే.ధీరజ్,రేడియేషన్ అంకాలజీ డాక్టర్ ఎం.వెంకట రమణలు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ప్రాథమిక దశలో కేన్సర్‌ను గుర్తిస్తే నివారణ సులభం అవుతుంది. అదేవిధంగా 3,4స్టేజ్‌లో కూడా ఇప్పటి వైద్య శాస్త్ర అభివృద్ధి వలన అసాధ్యం కాదు అన్నారు.గ్రామీణ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జంగం జోషి మాట్లాడుతూ కేన్సర్ పై చక్కటి అవగాహన కల్పించిన వైద్యులకు కృతజ్ఞతలు, హోస్ట్ మాణిక్య రత్నం కు అభినందనలు తెలిపారు.తమ సంస్థ తరుపున సహకారం వుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు తిరుమలరావు, చిరంజీవి, ప్రకాష్, అలక రాజు, వీరభద్రరావు, రమేష్, రమణారావు, శివ, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డాది గ్రామంలో మజలీకి తప్పని కష్టాలు...

బుచ్చయ్య పేట ఏప్రిల్ 7 ప్రభాత వార్త



గ్రామీణ ప్రాంతాల్లో మజలీ నిర్వహణలో ఎదురవుతున్న కష్టాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వడ్డాది గ్రామంలో ఇటీవల జరిగిన సంఘటనలు ఈ సమస్యను మరోసారి వెలుగులోకి తీసుకొచ్చాయి. గ్రామస్థులు చెబుతున్న వివరాల ప్రకారం వడ్డాది కొత్తూరు కస్పా కాలువ దగ్గర స్మశాన వాటిక ఉంది.మజలీ నిర్వహణకు అవసరమైన వసతులు సరైన విధంగా లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శుభ్రత, మరియు రవాణా వంటి అంశాల్లో లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.ఈ విషయంపై గ్రామ పెద్దలు స్పందిస్తూ, సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు సరైన పరిష్కారం రాలేదని తెలిపారు. వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం మరియు స్థానిక సంస్థలు తక్షణమే స్పందించి, అవసరమైన సదుపాయాలు కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## అమరావతి రాజధానికి చట్టబద్ధత ప్రజల కళ్ళల్లో ఆనందం



### మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్

అనకాపల్లి ఏప్రిల్ 7,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధ రాజధానిగా రాష్ట్రపతి ఆమోదిస్తూ గజట్ నోటిఫికేషన్ విడుదల చేసినందుకు ప్రధాని మోడీ హోం శాఖ మాత్యులు అమిత్ షా భారత రాష్ట్రపతి ముర్మి కు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు మంగళవారం పార్టీ కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు పాలాభిషేకం చేస్తూ బాణాసంచి వెలిగించి కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి నాగ జగదీష్ మాట్లాడుతూ ప్రపంచంలోనే 197 దేశాలకు రాజధానులు ఉన్నాయని, మన దేశంలోని ప్రతి రాష్ట్రానికి రాజధాని ఉందని, కానీ ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఒక్కసారి ఓటు వేసినందుకు రాష్ట్రాన్ని విధ్వాంశం చేస్తూ పంచభూతాలను మింగేసి, ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టి 12 సంవత్సరాలుగా రాజధాని లేని రాష్ట్రంగా కుట్రలు కుతంత్రాలు చేస్తూ మూడుముక్కలాటాడుతూ రాష్ట్రాన్ని ఆర్థికంగా అధోగాతిపాలు చేసిన జగన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ గురించి మాట్లాడే హక్కు లేదని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కోట్ని రామకృష్ణ, కుప్పిలి జగన్, సాలాపు నాయుడు, పొలిమేర నాయుడు, కొరిబిల్లి మహాలక్ష్మి నాయుడు, కొమ్మోజు రామకృష్ణ, కాండ్రేగల వెంకట సూరి, ఎలమంచిలి బంగారు రాజు, పెంటకోట వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## పెంటకోటలో సిడబ్ల్యూసి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త




ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సంద ర్భంగా మంగళవారం మండలంలోని పెంటకోటలో సిడబ్ల్యూసి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది. గ్రామంలోని తుఫాన్ బిల్డింగ్ వద్ద ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ మెగా వైద్య శిబిరంలో డాక్టర్ పివి శ్రీనివాస్ వైద్య బృందం డాక్టర్ ఎస్ రాజీవ్ కుమార్, డా.కె సరోజ తదితరులు గ్రామంలోని పేదలు, చిన్న పిల్లలకు వైద్య సేవలందించారు. ఉచితంగా మందులు, రొట్టెలు, రస్కుల పేకెట్స్ పంపిణీ చేశారు. ఆరోగ్యం ఎలా కాపాడుకోవాలి అనే విషయంపై పలు సలహాలు, సూచనలు అందజేశారు. సుమారు 200 మందికి పైగా పాల్గొని ఉచితంగా మందులు తీసుకొన్నారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి ట్రస్ట్ అధ్యక్షులు సాదే రాజుబాబు, సెక్రెటరీ ఎస్ ప్రభురాజ్, టీడీపీ సీనియర్ నాయకులు చిక్కాల శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నెల రోజులు వ్యవధిలో ముగ్గురు ఆశ వర్కర్లు మృతి

## వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి -ఆశ వర్కర్లకు ఘన నివాళి

పాడేరు,ఏప్రిల్7,ప్రభాతవార్త:



పాడేరు మండల మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశడే సందర్భంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో కె కుమ్మరి పుట్, బొడ్డుమామిడి, బొడ్డగొంది, గ్రామాల్లో పనిచేస్తున్న ముగ్గురు ఆశ వర్కర్లు అనారోగ్యంతో మరణించడంతో మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది, ఆశ వర్కర్స్, సిహెచ్ డబ్ల్యులు, ముగ్గురు ఆశ వర్కర్లకు ఘనంగా నివాళులు అర్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న ఆశ వర్కర్స్ నెలరోజుల వ్యవదిలో అనారోగ్యంతో ముగ్గురు చనిపోవడంతో చాలా భాధకారమణి, చనిపోయిన ఆశ వర్కర్స్ కు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందించే పరిస్థితి నేడు కనిపించడం లేదని , ఆశ వర్కర్స్ జీత - భత్యాలపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు రోడ్డును పడాల్సిన పరిస్థితి వచ్చిందని 30 - 40 సంవత్సరాలుగా క్షేత్రస్థాయిలో ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్న ఆశ వర్కర్లు,,సిహెచ్ డబ్ల్యు చనిపోతే ఎటువంటి ఆర్థిక- ఉద్యోగ భరోసా లేకుండా పోయిందని, అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచన చేయాలని వారు ప్రభుత్వానికి, అధికారుల కోరారు. గిరిజన ప్రాంత వైద్యాలు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ చనిపోయిన ఆశ వర్కర్లకు ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక ఉద్యోగ భరోసా లేనందున మనమే మనకు తోచినంత ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని పిలిపివగా ఆశ వర్కర్లు సిహెచ్ డబ్ల్యు ఆరోగ్య సిబ్బంది తమకు తోచినంత ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఇక ఏ ఆశ వర్కర్ గాని కానీ సిహెచ్ డబ్బులు గానీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కష్టాల్లో ఉన్న వారిని ఓ కుటుంబంగా ఆర్థికంగా ఆదుకోవాలని, ఆ కుటుంబానికి మేమున్నామని భరోసా కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ మనోజ్ఞ, సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎం.పీ.డీ.వోను సన్మానించిన వంచుల మాజీ సర్పంచ్ దంపతులు

గూడెం కొత్తవీధి, ఏప్రిల్ 7 (ప్రభాతవార్త



మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) బిహెచ్వి రమణబాబును వంచుల గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ వనపల కాసులమ్మ, ఆమె భర్త రాజేష్ దంపతులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు ఎంపీడీవో రమణబాబుకు శాలువా కప్పి, పుష్పగుచ్చం అందజేసి తమ అభినందనలు తెలిపారు. వంచుల పంచాయతీకి స్పెషల్ ఆఫీసర్‌గా నియమితులైన ఆయన సేవలు గ్రామ అభివృద్ధికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, కార్యాలయ సిబ్బంది పాల్గొని ఎంపీడీవో కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అమ్మవారి భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు

పాడేరు,ఏప్రిల్7,ప్రభాతవార్త



గిరిజన ఆరోగ్య దైవం కోరికలు తీర్చే కొంగు బంగారం పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి సన్నిధిలో ఆలయ కమిటీ చైర్మన్, పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు పాడేరు మండలం లగిసపల్లి గ్రామస్తులు లకే చిరంజీవి పాత్రుడు కుమారులు లకే కర్రీ పాత్రుడు, లకే మోదపాత్రుడు, మోదకొండమ్మ, చిరంజీవి బాబు, మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. స్థల దాతలు లకే సింహాచలం అమ్మ,మాజీ జెడ్పిటిసి రొబ్బ ఉషారాణి అన్న ప్రసాదం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు, ఆలయ కమిటీ సభ్యులు చల్లా రామకృష్ణ, బోనంగి వెంకట రమణ, కిల్లు చంద్రమోహన్ ,దుర్గా పూజారి రంజిత్ కుమార్,గబలంగి శంకర్రావు ,గూడెం సూర్యప్రకాష్, కూర రాము, లకే రత్నబాయి, పలాసి రమణమ్మ, జంపరంగి సత్తిబాబు, మోద స్వరూప పాల్గొన్నారు.

# ఉపాధి హామీ నిధులు విడుదలపై సమగ్ర విచారణ నిర్వహించాలని సీ.పి.ఎం పార్టీ డిమాండ్

పాడేరు,ఏప్రిల్7,ప్రభాతవార్త




అల్లూరి జిల్లా గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం పేరుతో 650 కోట్ల ప్రజాధనం దోపిడీకి అధికారులు, కాంట్రాక్టర్ల కుమ్మక్కు అయ్యారని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వంతలా దాస్‌తో కలసి పాడేరు కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పల నరస నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆరోపించారు అల్లూరి సీతారామరాజు జిల్లా మారుమూల గిరిజన గ్రామాల్లో రహదారి సౌకర్యాలు లేకపోవడంతో అంబులెన్స్‌లు కూడా చేరుకోలేని దారుణ స్థితి నెలకొని ఉంది. డోలీ మోతలతో ఆసుపత్రులకు తీసుకెళ్లేందుకు సకాలంలో చేర్చలేక ఆదివాసి రోగులు మృతి చెందుతున్నారు. ఈ ఆక్రందనను దృష్టిలో ఉంచుకుని, గిరిజనులకు రహదారి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం కింద సుమారు 650 కోట్ల రూపాయల విలువైన రోడ్ల పనులు మంజూరు చేసిందనీ కానీ ఈ నిధులు సరైన విధంగా వినియోగపడకుండా తీవ్ర అక్రమాలు జరిగాయని సీ.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి అప్పలనరస పేరొన్నారు. జిల్లా అధికారులు కావాల్సిన వారికి మాత్రమే పనులు అప్పగిస్తూ పనులు ప్రారంభం కాకముందే అడ్వాన్స్ పేరుతో రాత్రికి రాత్రే బిల్లులు చెల్లించార అప్పలనరస ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి 'వీబీ జీ రామ్ జీ' పథకాన్ని ప్రారంభించడంతో, ఉపాధి హామీ యాప్‌ను క్లోజ్ చేస్తున్నారని. పేరుతో పనులు జరగకుండానే బిల్లులు అప్‌లోడ్ చేశారన్నారు.రోడ్లు పూర్తి కాకముందే బిల్లులు చెల్లించడం జరిగిందనీ సి పి ఎం పేర్కొంది. ఇటీవలి కాలంలో సుమారు 1000 ఎఫ్‌టిఓలు జనరేట్ అయ్యాయి. ఆర్థిక సంవత్సరం చివరి కావడంతో జిల్లా అధికారులకు అత్యంత సన్నిహితులైన పెద్ద కాంట్రాక్టర్లకు బిల్లులన్నీ మంజూరు చేశారన్నారు. గతంలో జనరేట్ చేసిన ఎఫ్‌టిఓలను నిధులు లేవని పేరుతో క్యాన్సిల్ చేశారనీ ఫలితంగా సుమారు 300 మంది చిన్న చిన్న కాంట్రాక్టర్లు (పది లక్షల వరకు పనులు చేసుకున్నవారు) బిల్లులు అందకుండా రోడ్డుమీద తిరుగుతున్నారన్నారు. వడ్డీలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. డ్వామా కార్యాలయంలో ఎఫ్‌టిఓలు జనరేట్ చేయడానికి కూడా డబ్బులు ఇవ్వాల్సి వస్తోందని, కమిషన్ కక్కుర్తితో గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, డ్వామా అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అప్పల నరస ఆరోపించింది. ఫలితంగా నాణ్యతలేని రోడ్లు నిర్మాణం జరుగుతున్నాయి. వచ్చే వర్షాకాలంలో ఈ రోడ్లన్నీ మరమ్మత్తుకు గురవుతాయని స్పష్టం చేసారు.650 కోట్ల ప్రజాధనాన్ని కొంతమంది కాంట్రాక్టర్లు, జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు కుమ్మక్కై దోచుకుంటున్నారన్నారు. ప్రభుత్వ పెద్దల పేర్లను ఉపయో గించుకుని అక్రమాలు జరుపుతున్నారన్నార ఈ నిర్మాణాలు.బిల్లులు చెల్లింపులపై విచారణ చేసి అక్రమాలకు పాల్పడిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పీ.అప్పలనరస ధీమా డి చేసారు.

# అరకులోయ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలకు అకాడమిక్ ఆడిట్‌లో "ఎ" గ్రేడ్

అరకులోయ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన అకాడమిక్ ఆడిట్‌లో ప్రతిష్టాత్మకమైన ఎ గ్రేడ్‌ను సాధించింది. వార్షిక ఆడిట్లో భాగంగా రికార్డులు కళాశాల ఆవరణలో వనరులు తదితర అంశాలను పరిశీలించారు. ఈ ఆడిట్ సందర్భంగా అకాడమిక్ అడ్వైజర్లు ఆర్ జయప్రకాష్ రావు, జొగ్గుమంత్రి షర్మిల శ్రీ కళాశాలను సందర్శించి, బోధనా విధానం మరియు విద్యా కార్యక్రమాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా తదుపరి ఎన్ఏఏసి ఆడిట్ కోసం కీలక సూచనలు, బోధనలో నూతన పద్ధతులు అనుసరించడం, డిజిటల్ టీచింగ్‌పై దృష్టి, విద్యార్థుల ప్రగతిని నిరంతరం అంచనా వేయడం, ప్రతి విభాగంలో సరైన డాక్యుమెంట్ టేషన్ నిర్వహించడం అవసరమని తెలిపారు. అదేవిధంగా విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ ఈ విజయానికి అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది సమిష్టి కృషి కారణమని తెలిపారు. కళాశాల విద్యా ప్రమాణాలు బోధన విధానం విద్యార్థుల అభివృద్ధి కార్యక్రమాలు మరియు సదుపాయాల పరంగా ఉన్నత స్థాయి ప్రదర్శనతో"ా గ్రేడ్ ను అందుకుందన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే ప్రోత్సాహంతో పనిచేసే, ఎన్ ఏ ఏ సి ఆడిట్ లో మరింత ఉన్నత ఆకాంక్షించారు.

# మహిళల భద్రతపై అవగాహన ర్యాలీ..

## భౌతిక దాడులపై "నిర్భయం"గా పోరాడండి: సి.ఐ సుధాకర్

గూడెం కొత్త వీధి,ఏప్రిల్ 7 (ప్రభాతవార్త




జీకే వీధిలో బాలికలు, మహిళలపై జరుగుతున్న భౌతిక దాడులను నిర్భయంగా ఎదుర్కోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ సూచించారు. మంగళవారం స్థానిక ఎస్సై సురేష్‌తో కలిసి జీకేవీధి లో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సీ.ఐ సుధాకర్ మాట్లాడుతూ బాలికలు, మహిళలను రక్షించాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యాసంస్థల్లో ర్యాగింగ్ వంటి ఘటనలను అరికట్టడంతో పాటు, సమాజంలో జరుగుతున్న భౌతిక దాడుల నుంచి వారిని కాపాడేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. దాడుల పట్ల భయపడాల్సిన అవసరం లేదని, ధైర్యంగా ఎదుర్కొని వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ ర్యాలీలో పోలీసులు, స్థానికులు పాల్గొని మహిళల భద్రతపై అవగాహన పెంపొందించారు.

# జిల్లా కలెక్టర్ టి.నిశాంతిని మర్యాదపూర్వకంగా కలిసిన మినుములు సర్పంచ్ చిట్టెమ్మ

పాడేరు,ఏప్రిల్7,ప్రభాతవార్త:



అల్లూరి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన టి.నిశాంతినీ మినుములు సర్పంచ్ లంకెల చిట్టెమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మినుమూరు పంచాయితీ పరిధిలో నిర్వహించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను,సర్పంచ్ సేవలను గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేసిన అవార్డులను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్పంచ్ చిట్టెమ్మకు శాలువా కప్పి సత్కరిస్తూ పంచాయితీ అభివృద్ధికితన వంతుగా సహకరిస్తానని కలెక్టర్ నిశాంతి హామీ ఇచ్చారు.

# ఎం.పీ.డీ.వో కార్యాలయంలో ఆధార్ సేవలు ప్రారంభం

గూడెం కొత్తవీధి ఏప్రిల్ 7 ప్రభాతవార్త



మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఆధార్ సేవలు ప్రారంభమయ్యాయని ఎం.పి.డి.ఓ తెలిపారు. ఇక నుంచి ప్రతి రోజూ ఆదార్ కొనసాగు తాయని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచు కోవాలని ఎంపీడీవో రమణబాబు తెలిపారు. ప్రజలు ఆధార్‌లో అనేక మార్పులు చేర్పులు మొదలగు సేవలు, ప్రజా ప్రతినిధులు మీ పరిసర గ్రామాలలోని ఆధార్ సేవలపై ఇబ్బందులు పడుతున్న ప్రజలను అవగాహన పరిచి వారికి సేవలు అందించేలా చూడాలని ఆయన కోరారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధికి 'సంపూర్ణత అభియాన్ 2.0' ఒక దిక్సూచి

## -జిల్లా కలెక్టర్ నిశాంతి

పాడేరు,ఏప్రిల్7,ప్రభాతవార్త



జిల్లా లో ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ లో భాగంగా జిల్లాలో 'సంపూర్ణత అభియాన్ 2.0' సూచికలను వంద శాతం సాధించేందుకు పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ టి.నిశాంతి అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎదురవుతున్న వివిధ సవాళ్లను అధిగమిస్తూ, సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని ఐటీడీ ప్రాజెక్ట్ అధికారి, విద్యా, వైద్య ఆరోగ్య, ప్రణాళిక, స్త్రీ శిశు సంక్షేమ, పశు వర్ధక, డ్వామా,డిఆర్‌డిఏ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. మంగళవారం ఉదయం ఆమె తన చాంబర్లో జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ, కార్యక్రమాలపై, అలాగే విద్య, వైద్యం,ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యా ప్రమాణాలను పెంచడం, మాతా- శిశు మరణాల రేటును తగ్గించి మెరుగైన వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఉద్యోగ, స్వయం ఉపాధి, నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు స్వయం ఉపాధి పథకాల ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాడం, ఎదరిక నిర్మూలన, ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా చూడటం ద్వారా పేదరిక నిర్మూలనకు కృషి చేయాలన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో జిల్లాలోని మారుమూల ప్రాంతాలకు సైతం రవాణా, తాగునీరు, విద్యుత్ వంటి కనీస మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. 'జిల్లా అభివృద్ధి కేవలం గణాంకాలకే పరిమితం కాకుండా, సామాన్యుడి జీవితంలో మార్పు తీసుకురావాలి. 'సంపూర్ణత అభియాన్ 2.0' లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలి. నిర్దేశించిన గడువులోగా అన్ని సూచికలలో జిల్లాను అగ్రస్థానంలో నిలపడమే మన లక్ష్యం గా పనిచేయ్యాలన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి జాయింట్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమాని శ్రీపూజ, ఐసిడిఎస్ పీడీ ఝాన్సీరామ్ పాడల్ , డిఇఓ కృష్ణారావు, సీపీవో ప్రసాదరావు , డిఏం హెచ్‌ఓ డాక్టర్ కృష్ణమూర్తి నాయక్ , పిడి డ్వామ విద్యాసాగర్, పి డి ఆర్ డి ఏ వి మురళి,ఏడి ఏం హెచ్ ఓ డాక్టర్ ప్రతాప్ , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 6 కేజీల గంజాయి పట్టివేత. ఆరుగురు పై కేసు నమోదు :ఎస్ఐ ఎల్ సురేష్

డుంబ్రిగుడ: ఏప్రిల్ 08 ప్రభాతవార్త



ఒడిశా నుంచి ఆంధ్ర మీదుగా బైకులో తరలిస్తున్న గంజాయిని పట్టుకున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు. గోరాపూ ర్ రైల్వే స్టేషన్ సమీపంలో గంజాయి రవాణా జరుగుతుందన్న ముందస్తు సమాచారంతో సిబ్బందితో మంగళవారం రైడ్ చేసి ఆరుగురు వ్యక్తులను అదుపులో తీసుకోవడం జరిగిందని చెప్పారు. గంజాయి పంపిణీ చేసిన వ్యక్తి పరారీకాగా మిగతా వాళ్లు ను గోరాపూర్ రైల్వే స్టేషన్లోని ట్రైన్ కొరకు వేచి ఉన్న సమయంలో 6 కేజీల గంజాయితో ఉండగా పట్టుకోవడం జరిగిందన్నారు. ఒడిశా రాష్ట్రం చటువా గ్రామానికి సంబంధించి వ్యక్తి దగ్గర వీరు గంజాయి కొనుగోలు చేశారన్నారు. నిందితుల్లో నలుగురు తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారుకాగా, తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందన్నారు. బైకుతోపాటు ఆరు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు చటువా గ్రామానికి చెందిన వ్యక్తి పరారీలో ఉన్నాడని తెలిపారు. గంజాయి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలి

## ప్రజలు, అధికారులు వ్యాధుల ప్రబలకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలి :జిల్లా కలెక్టర్ టి. నిశాంతి

పాడేరు,ఏప్రిల్7,ప్రభాతవార్త:



జిల్లాలో సీజనల్ వ్యాధులు విజృంభించకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ, వైద్య ఆరోగ్య సిబ్బంది, అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ టి.నిశాంతి సూచించారు. మంగళవారం హుకుంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, పాడేరులో తలారి సింగ్ జంక్షన్ వద్ద ఉన్న గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, మలేరియా ప్రబ లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మలేరియా నివారణ కొరకు ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.ఏదైనా జ్వరంతో బాధపడుతున్నట్లయితే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా వైద్యాన్ని పొందాలన్నారు. సికిల్ సెల్ ఎనీమియా మరణాలను తగ్గించుటకు వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన వైద్య సదుపాయాలు అందించడం ద్వారా ప్రాణాపాయం నుంచి తప్పించగలుగుతామన్నారు. కార్చి చల్లార్చిన నీరు త్రాగటం, దోమతెరలను ఉపయోగించడం ద్వారా వ్యాధుల ముప్పు నుండి బయటపడవచ్చాన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి ఆరోగ్య కేంద్రాన్ని అత్యున్నతమైన ఆధునిక ఆరోగ్య సదుపాయాలతో మోడల్ ఆరోగ్య కేంద్రాలుగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తామన్నారు. వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, సరిపడా మందులను ముందుగానే నిల్వ చేసుకోవాలన్నారు. ఆరోగ్య కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చే ప్రజల పట్ల ఆసుపత్రి సిబ్బంది స్నేహభావంతో మెలగాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా అందించే సేవలను ఏ విధముగా అందిస్తున్నారో ప్రత్యక్ష పర్యవేక్షణ ద్వారా ఆసుపత్రి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాడేరు మండలం తలార్ సింగ్ జంక్షన్ వద్దనున్న స్థానిక గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి వారికి అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థినులకు మెరుగైన విద్యా బోధనను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో వివిధ తరగతి గదులను సందర్శిస్తూ వారికి అందుతున్న విద్యా బోధన, మౌలిక సదుపాయాలు గురించి విద్యార్థినులను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ పివో తిరుమాని శ్రీ పూజ, హుకుంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి,సిబ్బంది, తలారి సింగ్ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంకాడ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం: యువకుడికి తీవ్ర గాయాలు

గూడెం కొత్తవీధి,ఏప్రిల్ 7ప్రభాతవార్త



మండలంలోని సంకాడ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. మండలంలోని కదుగుల గ్రామానికి చెందిన గుంట ధనుష్ ద్విచక్ర వాహనంపై మంగళవారం సాయంత్రం వెళుతుండగా సంకాడ గ్రామం జాతీయ రహదారిపై ఆవులు ఉండటంతో తప్పించబోయి పడిపోయినట్లు స్థానికులు తెలిపారు. అతనికి తలకి బలమైన గాయం కావడంతో స్థానికులు 108 కు సమాచారం అందించారు. 108 సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని చింతపల్లి సామాజిక ఆస్పత్రికి తరలించారు. రహదారిపై ఆవులను, పశువులను, మూగజీవాలను వదిలేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వాటి యజమానులు రోడ్లపైకి రాకుండా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతీయులు కోరారు.

# గ్రామపంచాయతీ పారిశుధ్య పనులకు నూతన ట్రాక్టర్ ప్రారంభం

(ఎస్ రాయవరం ఏప్రిల్ 7 ప్రభాత వార్త



మండలంలో కోరుప్రోలు గ్రామపంచాయతీ పారిశుధ్య పనులకు నూతనంగా ట్రాక్టర్ను మంగళవారం డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ, స్పెషలాఫీసర్ రమేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. పారిశుధ్య పనులుఎప్పటికప్పుడు రోడ్లపై చెత్త మరియు కాలువలో ఉన్న మురికిని ఎప్పటికప్పుడు తొలగించి ట్రాక్టర్లో వేసి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పత్తిపాటి సత్తిబాబు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# జీకే వీధి మండల సర్వసభ్య సమావేశంలో నియోజకవర్గం ఏర్పాటుకు తీర్మానం

గూడెం కొత్తవీధి,ఏప్రిల్ 7,ప్రభాతవార్త



చింతపల్లి శాసనసభ నియోజకవర్గం పునరుద్ధరించాలని కోరుతూ జికె వీధి మండల సర్వేసభ్య సమావేశంలో సభ్యులు తీర్మానం చేశారు. జికె వీధి మండల ఎంపీపీ బోయినకుమారి అధ్యక్షతన మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తొలుత ఈ సమావేశంలో మాట్లాడిన ఎంపిపి ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే ఈ సర్వసభ్య సమావేశానికి అధికారులు రాకపోవడం బాధాకరమని అన్నారు. ఆర్వీ నగర్, సీలేరు రహదారి పనులు జాప్యంపై మండిపడ్డారు. జిల్లా పరిషత్ సమావేశంలో ఈ రోడ్డు పనులపై అడిగినప్పుడు రెండు వారాల్లో పూర్తి చేస్తామని కలెక్టర్ ఆమె ఇచ్చారని అయితే ఇక్కడ పనులు మాత్రం జరగడంలేదని పేర్కొన్నారు. దీనిపై ఆర్ అండ్ బి శాఖ జేఈఈ మాట్లాడుతూ క్రషర్స్ నిలిచిపోవడం వల్ల మెటీరియల్ రాక పనులు జాప్యం జరుగుతోందని తెలిపారు. చాలామంది ఉపాధ్యాయు లు పాఠశాలలకు రాకుండా స్థానికులకు వ్యక్తిగత వాలంటీర్లుగా నియమించుకొని విధులకు దుమ్మా కొడుతు న్నారని గాలికొండ ఎంపీటీసీ సభ్యుడు బుజ్జిబాబు తెలిపారు. అలాంటి ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం వైస్ ఎంపీపీ ఆనందరావు మాట్లాడుతూ మండలంలో గ్యాస్ సరి పడా సక్రమంగా జరగడంలేదని, గ్యాస్ సిబ్బంది గ్రామాల్లో అధిక వసూళ్లకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. దీనిపై స్పం దించిన తాసిల్దార్ ఇప్పటికే గ్యాస్ నిర్వహకులపై కో ఆప్షన్ నెంబర్ కంప్లైంట్ చేయడం జరిగిందని ఈ మేరకు సబ్ కలెక్టర్ విచారణ కూడా చేపట్టినట్టు పేర్కొన్నారు. మొండిగడ్డ పంచాయతీలో చెక్డ్యామ్ నిర్మాణం కు సంబంధించి రైతులకు ప్రయోజనం లేకుండా జరుగుతోందని వారికి మేలు జరిగేలాగా చర్యలు తీసు కోవాలని మొండిగడ్డ ఎంపీటీసీ డిమాండ్ చేశారు. ఆ పంచాయతీ ప్రత్యేక అధికారిగా తాను చెక్ డాం పను లను చేయిస్తానని ఎంపీడీవో సమాధానం ఇచ్చారు. అనంతరం జిసిసి గిరిజన కాఫీ రైతులు పండించిన పం టను కొనుగోలు చేయడం వల్ల తీవ్రంగా నష్టపోయారని ఎంపీటీసీలు తెలిపారు. చింతపల్లి నియోజకవర్గం ఏర్పాటు అయ్యేలా ప్రతిపాదనలు పంపాలని కోరుతూ సమావేశంలో తీర్మానం చేశారు. ఎంపీడీవో రమణ బాబు, తాసిల్దార్ అన్నాజీరావు, వైస్ ఎంపీపీలో ఆనందరావు, దేవుడు, పరిపాలనాధికారి ఇమ్మానుయేల్ సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

# వేతన సవరణ తగ్గింపుపై... వినతి పత్రం

గొలుగొండ ఏప్రిల్ 7 ప్రభాతవార్త



పంచాయతీ కార్యదర్శుల వేతనాల్లో కోత విధిస్తూ మంజూరు చేసిన జీవోను తక్షణం తలను కోరుతూ ఎంపీడీవో ఉలబాల శ్రీనివాస రావుకు కార్యదర్శులు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ గతంలో ఉన్న జీవో 91ని రద్దు పరచి నూతనంగా మంజూరు చేసిన జీవో 60 ద్వారా మంజూరయ్యే వేతనాల్లో కోత పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పేస్కేల్‌ను రూ.28,280 నుండి రూ.25,220కి తగ్గించిన ప్రభుత్వం గతంలో జీవో 91 ప్రకారం గ్రేడ్ 3గా అప్ గ్రేడ్ చేసి పేస్కేల్ రూ.28,280 అమలు చేసిందన్నారు. ప్రభుత్వం జీవో 91 సవరించి జీవో 60 విడుదల చేసి పేస్కేల్ రూ.25,220కు తగ్గించిన జీవోను ప్రభుత్వం డిమాండ్ చేస్తూ తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీవోకు కార్యదర్శులు అంతా వినతి పత్రాన్ని అందజేశారు.

# బీజేపీ ఆధ్వర్యంలో మన ఊరు - మన జెండా

అనకాపల్లి రూరల్ ఏప్రిల్ 7, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మన ఊరు- మన జెండా కార్యక్రమంలో భాగంగా, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ డా.సి.ఎం రమేష్ మంగళవారం అనకాపల్లి జిల్లా పరిధిలో పలు గ్రామాల్లో పర్యటించి జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు ద్వారాపురెడ్డి పరమేశ్వర రావు అధ్యక్షతన లక్ష్మీదేవిపేటలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని పార్టీ జెండాను ఎగురవేశారు. మార్టూరు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. మధ్యాహ్నం అనకాపల్లి ఎంపీ క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండి పలు వినతులను స్వీకరించారు. సాయంత్రం పెందుర్తి నియోజకవర్గం అరిపాక గ్రామంలో, వేపగుంటలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొని పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రధాన కార్యదర్శులు బొడ్డేడ నాగేశ్వరరావు, ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వర రావు, చొక్కాకుల వెంకటరావు, ప్రధాన కార్యదర్శి రామునాయుడు,బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజానగరం స్కూల్లో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



మండలంలోని రాజానగరం హై స్కూల్లో కొత్తగా నియమితులైన మెగా డిఎస్సీ-2025 ఉపాధ్యాయులు విద్యా ర్థుల పట్ల తమ అనురాగాన్ని చాటు కున్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 25,000 రూపాయలు విలువైన 50 జతల స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎస్‌కె రహీమ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులను అభినందిస్తూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, సమానత్వ భావనను ప్రోత్సహించడం, క్రీడలలో బాగా రాణించేలా చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. స్పోర్ట్స్ డ్రెస్సులు అందుకున్న విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇటువంటి కార్యక్రమాలు తోటి విద్యార్థుల్లో పాఠశాల పట్ల ఆసక్తిని పెంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను అందించడం ద్వారా వారి విద్యాభివృద్ధికి తోడ్పడాలని ఉపాధ్యాయులు సంకల్పించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని ఉపాధ్యాయులు తెలిపారు.

# పంచాయతీ పాలకవర్గంకు అభినందన వీడ్కోలు ఘనంగా సన్మానం

ఎస్.రాయవరం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



మండలంలోని కొరుప్రోలు గ్రామం లో మండల తాజా మాజీ ఎంపీపీ కే.వెంకటలక్ష్మి మరియు పంచాయతీ పాలకవర్గముకు ఘనంగా సన్మానించారు. ఐదు సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా మంగళవారం గ్రామపంచా యతీ పరిధిలో పంచాయతీ సర్పంచ్ సూరివేణితో పాటు వార్డు సభ్యులకు సన్మానించారు. ఎంపీపీ వెంకటలక్ష్మి మాట్లాడుతూ మండల, గ్రామాల, అభివృద్ధికి అధికారులు, నాయకులు, గ్రామస్తులు సహకరించినందుకు అందరికీ రుణపడి ఉంటామన్నారు. అనంతరం సర్పంచ్ సూరి వేణు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి సహకరించిన ప్రజలతోపాటు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి సత్తిబాబు, పిఎసిఎస్ అధ్యక్షుడు గుర్రం రామకృష్ణ, పిఎస్ఆర్ ,వైస్ సర్పంచి కే.గోపాలరావు, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ వీఆర్వో శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

# పాయకరావుపేట మండలంలోని గ్రామ పంచాయతీలకు " స్పెషల్ ఆఫీసర్లు" వీరే

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



మండలంలోని ఇరవై నాలుగు గ్రామ పంచాయతీలకు "స్పెషల్ ఆఫీసర్లు"ను నియమించామని ఎంపిడిఓ పి.విజయలక్ష్మీ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ యాక్ట్, 1994లోని సెక్షన్ 143 ప్రకారం, జిఒఎంఎస్ నెంబరు 47 ద్వారా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టారు. ఏప్రిల్ 2వ తేదీతో గ్రామ పంచాయతీల్లో సర్పంచుల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్లను నియమించింది. ఏప్రిల్ 3వ తేదీ నుంచి పంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన ప్రారంభమయింది. మండలంలోని పెదరాంబద్రపురం, మంగవరం, కందిపూడి, పాయకరావుపేట పంచాయతీలకు ఎంపిడిఓ పి విజయ లక్ష్మీ, పాల్తేరు, శ్రీరాంపురం, రాజవరం, ఎస్ నర్సాపురం పంచాయతీలకు తహసీల్దారు దొంకాడ శాంతి భూషన్ రావు, పిఎల్ పురం, సీతారాంపురం, గుంటపల్లి, సత్యవరం పంచాయతీలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి శరత్ బాబు, అరట్లకోట, కేశవరం, వెంకటనగరం, పాల్మన్ పేట పంచాయితీలకు మండల వ్యవసాయ శాఖ అధికారి పి ఆదినారాయణ, కుమారపురం, ఈదటం, పెంటకోట, నామవరం పంచాయతీలకు డిప్యూటీ ఎంపిడిఓ ఎస్ జీవన్ లత, మాసాహెబుపేట, కొత్తూరు, గోపాలపట్నం, రాజగోపాలపురం పంచాయతీలకు ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇఇ కె ఫణివర్మలను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించారు.

8skl13:8skl13.qxd 07-04-2026 23:05 Page 1



## పరిమళించిన మానవత్వం... గాయపడిన ఆవును కాపాడిన స్థానికులు



పాతపట్నం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త : మానవ సంబంధాలే కుంటుపడుతున్న ఈ రోజుల్లో మాతృ మూర్తితో సమానంగా భావించే గోమాత ప్రమాదానికి గురైతే, స్థానికులు స్పందించిన తీరు ఆదర్శప్రాయంగా నిలిచింది. పాతపట్నం మేజర్ పంచాయతీలోని మార్కెట్ వద్ద ప్రధాన రహదారిపై మొన్న రాత్రి రోడ్డు దాటుతున్న ఒక ఆవును వేగంగా వచ్చిన వాహనం బలంగా ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే ఆపకుండా డ్రైవర్ అక్కడి నుండి వెళ్ళిపోయాడు. ఈ ప్రమాదంలో ఆవు తీవ్ర రక్తగాయాలతో రోడ్డుపై పడిపోయి విలవిలలాడు స్పృహ కోల్పోయింది. రోడ్డుపై ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆవును చూసి స్థానికులు చలించిపోయారు. వెంటనే ఈ విషయాన్ని బిజేపి సీనియర్ నాయకులు దుక్క శ్రీకాంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న ఆయన హుటాహుటిన అక్కడికి చేరుకుని, పరిస్థితి తీవ్రతను గమనించి పశుసంవర్ధకశాఖ అధికారులకు సమాచారం అందించారు. స్థానికులు, శ్రీకాంత్ రెడ్డి సమాచారం మేరకు కాగువాడ పశువైద్యాధికారి పి.అనిల్ కుమార్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆవుకు అత్యవసర చికిత్స అందించి ఆ మూగజీవి ప్రాణాన్ని నిలిపారు. గోమాత ప్రాణాలను కాపాడిన డాక్టర్ అనిల్, దుక్క శ్రీకాంత్‌రెడ్డి స్థానికులను,పలువురు అభినందించారు.

## క్రీడాకారులకు ప్రోత్సాహం



మెళియాపుట్టి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త : క్రీడాకారులు చక్కటి ప్రతిభ కనబరచి ఉన్నత శిఖరాలకు ఎదగాలని మండల కేంద్రానికి చెందిన దుక్క నరసింహారెడ్డి(బాబు) అన్నారు. పలువురు యువకులకు క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదవపడతాయని, యువత క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలన్నారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు రెండు ఆవులు మృతి



కంచిలి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త: కంచిలి మండలం నాత పుట్టుగ గ్రామంలో మంగళవారం సాయంత్రం పిడుగు పడి రెండు ఆవులు మృతి చెందాయి. రిషికేశ్ దొలై కు చెందిన కొబ్బరి తోటలో రెండు ఆవులపై భారీ పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందాయి. వీటి విలువ సుమారు 70 వేల రూపాయలు ఉంటుందని వైద్యురాలు టి.శిరీష తెలిపారు.

## కళాశాలలో అకడమిక్ ఆడిట్ విజయవంతం : ప్రిన్సిపాల్



ఆమదాలవలస, ఏప్రిల్ 7, (ప్రభాతవార్త) : తొగరాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 202526 విద్యా సంవత్సరానికి గాను ఎకడమిక్ ఆడిట్ విజయవంతంగా పూర్తయిందనీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సత్యనారాయణరావు మంగళవారం తెలిపారు. అకాడమిక్ అడ్వైజర్ గా శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుంచి శ్రీమతి కె మోనిక, పాతపట్నం కళాశాల నుంచి టి.రమేష్ కళాశాలలోని వివిధ విభాగాలు, కార్యాలయ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, విద్యార్థులతో సంభాషించి చాలా సంతృప్తిని వ్యక్తం చేశారు. స్థానిక దాతల నుంచి నిధులు ఇన్ఫ్రాస్ట్రక్చర్ సేకరించడం ద్వారా కళాశాలను అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రయత్నించాలని సూచన చేశారు. అధ్యాపకులందరూ చిత్తశుద్ధితో పని చేస్తున్నారని, అనుభవజ్ఞులైన ఐ క్యూ ఎ సి సమన్వయకర్త డా డి.పైడితల్లి ద్వారా ఎకడమిక్ పెర్ఫార్మన్స్ బాగా కనిపిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. స్థూలంగా విద్యా ప్రమాణాల బాగున్నప్పటికీ అవస్థాపన సౌకర్యాలు లోటు బాగా కనిపిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి రామారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## శస్త్ర చికిత్సతో ప్రాణం దక్కిన పుంగనూరు ఆవు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :అరుదైన శస్త్ర చికిత్సతో విలువైన పుంగనూరు సంకరజాతి ఆవుకు ప్రాణం దక్కింది. వివరాల్లోకి వెళితే పోలాకి మండలం, పిరియాగ్రహారం గ్రామానికి చెందిన గురువు సీతయ్య అను రైతు వద్ద గల పుంగనూరు (సంకర జాతి) ఆవు సోమవారం వేకువ జాము నుండి ప్రసవ వేదనతో ఇబ్బంది పడుతూ ఉంది. దూడ రాకుండా గర్భస్థ మావి అనేది బయటికి వచ్చి ఆవుకి ప్రాణాంతకంగా మారడంతో పశు వైద్యులు చికిత్స అందించినా సాధారణ ప్రసవం కాలేకపోవడంతో చివరి దశలో నిమ్మాడ పశువైద్యాధికారి డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్ ని సంప్రదించి వాహనంలో ఆసుపత్రికి తీసుకురాగా అదే వాహనంలో శస్త్ర చికిత్స నిర్వహించి విజయవంతంగా తల్లి కడుపులోనే చనిపోయిన దూడని తీయడం జరిగినది. సకాలంలో చికిత్స చేయడం వల్ల ఆవు బ్రతికిందని రైతు ఆనందం వ్యక్తం చేసారు.

## న్యూఢిల్లీలో ప్రతిభ కనబర్చిన కంచిలి విద్యార్థులు




కంచిలి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త : కంచిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలంపియాడ్ బంగారు రజక పతకాలు సాధించి కంచిలి ఉన్నత పాఠశాల పేరును మారుమోగించారు. అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ 2025 నిర్వహించిన మ్యాథ్స్ ఒలంపియాడ్ లో కంచిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు సాయి కిషోర్ పాత్రో మల్లార్పు బాలకృష్ణ , గుడియా యువశ్రీ బంగారు పతకాలు సాధించచగా మారేడు దీపిక, నక్క అవంతిక, కొండా శ్యామ్ రజత పతకాలు సాధించారు. అలాగే లోపింటి ధనలక్ష్మి గుడియ చరణ్ ,గగన్ పాత్ర, లండ ప్రసాద్ రెడ్డి, యజ్జల పూజలకు కాంస్య పతకాలు లభించాయి. వీరికి శిక్షణ ఇచ్చిన గణిత ఉపాధ్యాయులు అశోక్ కుమార్, సూర్య ప్రకాష్, ప్రసాదరావు, సుధాకర్‌ను ప్రత్యేకంగా సత్కరించారు. ఇంతటి ఘనవిజయాన్ని సాధించి పాఠశాల పేరును దేశ రాజధానిలో మార్మోగించిన విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులు పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

## హిందువులు ఐకమత్యంతో మెలగాలి



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: కన్యకా పరమేశ్వరి ఆలయములో విశ్వహిందూ పరిషత్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశ్వహిందూ పరిషత్ అఖిలభారత్ ప్రధాన కార్యదర్శి, న్యూఢిల్లీ. అయోధ్య రామ మందిర ఆలయ నిర్మాణ ఇన్చార్జ్, అయోధ్య కోటేశ్వర శర్మ పాల్గొన్నారు. అయన మాట్లాడుతూ హిందువులు చైతన్య పరుస్తూ ఐక్యతతో మెలగాలని సంఘాన్ని గ్రామస్థాయిలో బలోపేతానికి కృషి చేయాలని నేటి ప్రపంచ స్థాయిలో దేశం తాలూకు పేరు ప్రఖ్యాతలు విశ్వ గురువుగా మళ్లీ అవతరించే తరుణంలో ఉందని వివరించారు. ఆలయాల రక్షణ మనందరి బాధ్యత అని చెబుతూ అయోధ్య రామ ఆలయము ఎంతో అభివృద్ధి చేశాము. అందరూ తప్పక దర్శించుకోవాలని ఆహ్వానం పలికారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు ఎల్.ఆనందరావు, ఇచ్ఛాపురం ప్రఖండ అధ్యక్షులు పాక తులసీదాసు, ఇచ్ఛాపురం ప్రఖండ కార్యదర్శి సదాశివుని శ్రీనివాసరావు, కోశాధికారి ఆసి మోహన్ రెడ్డి ముఖ్య సలహాదారులు రావి రాంప్రసాద్ మాస్టర్, లోపింటి సత్యం, టెంక లోకేష్ కాదా వెంకటరావు, కాళ్ల శ్రీను, వికే ప్రసాద్, మంగి లక్ష్మి విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్నినో ప్రభావంతో వర్షాలు తగ్గే అవకాశం



మెలియాపుట్టి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: తక్కువ నీటితో పండే పంటలను వేసుకోవడానికి రైతులు మొగ్గు చూపాలని ఉద్యాన అధికారి ప్రియాంక తెలిపారు. ఎల్నినో అనగా పసిఫిక్ మహాసముద్రంలో నీటి ఉష్ణోగ్రతలు పెరిగి ప్రపంచ వాతావరణంలో మార్పులు తెచ్చే వాతావరణ ప్రక్రియ. వాతావరణ నిపుణుల అంచనా ప్రకారం 2026 లో ఎల్నినో ప్రభావం వల్ల నైరుతి రుతుపవనాలు సకాలంలో రాకపోవచ్చు. దీనివల్ల ఖరీఫ్ సీజన్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. పంటల దిగుబడి పై ప్రతికూల ప్రభావం చూపుతుంది. వర్షాలు సరిగ్గా పడకపోవడంతో రైతులు విత్తనాలు వేయడం ఆలస్యం అవుతుంది. దీనివల్ల క్రాప్ సైకిల్ మారిపోయి దిగుబడి తగ్గే అవకాశం ఉంటుంది. ఎల్నినో సమయంలో వేడి గాలులు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయి ఇది నేలలోని తేమను త్వరగా ఆవిరి చేస్తుంది. ఫలితంగా మొక్కలు వాడిపోతాయి. వర్షాలు లేకపోవడం వల్ల ప్రాజెక్టులు చెరువుల్లో నీటిమట్టం పడిపోతుంది కావున వర్షాధార పంటలే కాకుండా తాగునీటి ఆధారిత పంటలు వరి వంటివి సాగు కూడా ఇబ్బందికరంగా మారిపోతుంది.

## కంచిలిలో గాలులతో కూడిన భారీ వర్షం



కంచిలి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: వేసవి తాపానికి అల్లాడుతున్న ప్రజలకు మంగళవారం సాయంత్రం కురిసిన వర్షం కొంత సమయం ఊరటనిచ్చి చల్లదనం ఏర్పడింది. మధ్యాహ్నం 12 గంటల నుండి ఈ వర్షం ప్రారంభమైంది. మండలంలో చాలా ప్రాంతాల్లో వడగళ్లతో వాన కురిసినట్లు తెలుస్తుంది. ఇప్పుడే చేతికి అంది వస్తున్న జీడి మామిడి తోటల్లో కురిసిన వర్షాలకు పంట నష్టం జరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

## ఉపాధి పనులు పరిశీలించిన సీపీఐ నాయకులు



రాజాం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : రాజాం మండలం ఒమ్మి, గురువ్వా గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కూలీలతో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. రాజాం నియోజకవర్గ కార్యదర్శి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్ ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్ర అప్పారావు మాట్లాడుతూ ఈ నెల 10 ,11, 12 తేదీల్లో అనంతపురం నుంచి బండ్ల పల్లి గ్రామం నుండి పాదయాత్ర నిర్వహించిన అనంతరం12వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహించినట్లు ఆయన అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారం వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ తీసుకున్న నిర్ణయాల వల్ల గ్రామీణ పేద కూలీలు, చిన్న, సన్నకారు రైతులు అండగా ఉండే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని రద్దు చేసింది. దాని స్థానంలో ఎలాంటి హక్కులు లేని వి బి జి రాంజీ పథకాన్ని ప్రవేశపెట్టి వ్యవసాయ కూలీలను మరింత బలహీనత చేయాలని కేంద్ర ప్రభుత్వాల కుట్రతో వారి హక్కులను కాలరాసే విధంగా ముందుకు సాగుతుందని ఆయన దుయ్యబట్టారు. కూలీలకు ప్రతి ఏడాది 200 రోజులు కల్పిస్తామని హామీ ఇచ్చి 125 రోజులకు చేపడుతున్నామని గొప్పలు చెప్పడం తప్ప , ప్రచారానికి 300 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు తప్ప. ఉపాధి పనులను అమలు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి రౌతు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేశారు : రెడ్డిశాంతి




పాతపట్నం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : గత వైసిపి ప్రభుత్వ హయాంలో గడపగడపకూ అందిన సంక్షేమం, నేడు కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అగమ్యగోచరంగా మారిందని వైఎస్సార్ సీపీ క్రమశిక్షణా కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి మంగళవారం ఓ ప్రకటనలో విమర్శించారు. ప్రభుత్వం రూ.3 వేల కోట్లకు పైగా ఆసుపత్రులకు బకాయి పెట్టడం వలన నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల రోగ పీడితులు తీవ్ర అవస్థలు పడుతున్నారని, చికిత్సల కోసం ఆరోగ్యశ్రీ కార్డుతో ఆస్పత్రులకు వెళ్లి నిరాశగా వెనుదిరుగుతున్నారని ఆమె మండిపడ్డారు. నాడు తన పాదయాత్రలో ఖరీదైన వైద్యం దొరక్క పేదలు పడుతున్న ఇబ్బందులు చూసి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి తొలిసారి ముఖ్యమంత్రి అయ్యాక ఆరోగ్యశ్రీ పథకం తీసుకొచ్చారని, తన తండ్రి ఆశయాలకు అనుగుణంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో కూడా వైద్యం కోసం పేదలు ఏ ఒక్కరూ అప్పులపాలు కాకూడదనే తాపత్రయంతో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రజలకు మరింత చేరువ చేశారని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్సా వ్యయ పరిమితిని ఏకంగా రూ.25 లక్షలకు పెంచుతూ చరిత్రాత్మక నిర్ణయం జగన్ తీసుకున్నారని, అలాగే చికిత్స అనంతరం రోగులు కోలుకునే వరకూ ఆ కుటుంబం జీవన భృతి కోసం ఇబ్బంది పడకుండా వైఎస్సార్ ఆరోగ్య ఆసరా ద్వారా ఆదుకున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వ నిర్వాకం కారణంగా ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తంచేశారు. సర్కారు ఆసుపత్రుల్లో మందుల కొరత వేధిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నెట్‌వర్క్ ఆస్పత్రులకు బిల్లులు చెల్లించకపోవడం వల్ల ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయాయని, ఆరోగ్యశ్రీ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. వైసిపి హయాంలో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు ఏర్పాటుకు కేంద్రం నుంచి అనుమతి పొందామని, నాడునేడు కింద ఆస్పత్రుల అభివృద్ధికి రూ.17 వేల కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. 2014 నుంచి 2019 వరకు కేవలం 1059 వ్యాధులకు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్సలు అందించగా, 2019 నుంచి 2024 వరకు 3257 వ్యాధులకు చికిత్స అందించామని, 2019లో అప్పటి టిడిపి ప్రభుత్వం రూ.632 కోట్లు బకాయిలు పెట్టి వెళ్లిపోగా తమ వైసిపి ప్రభుత్వం చెల్లించిందని ఆమె గుర్తు చేశారు. ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వ వైఖరికి ప్రజలు బుద్ధి చెప్తారని రెడ్డి శాంతి అన్నారు.

## ప్రమాదకరంగా డీపీఎన్ రహదారి .. పట్టించుకోని అధికారులు



సంతబొమ్మాళి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : మండల కేంద్రం సంతబొమ్మాళి కోవెల జంక్షన్ డిపిఎన్ రహదారిలో పెద్ద గుంత పడింది. దీనితో ఆ రహదారి వెంబడి వెళ్లే వాహన చోదకులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రహదారి పై నుంచి నిత్యముమురుగు నీరు ప్రవహిస్తూ ఉండడంతో పెద్ద గుంత పడి దుర్గంధంగా తయారైంది. ఈడిపిఎన్ రహదారిలో కోవెల మూడు రోడ్ల జంక్షన్ నుంచి బోరుభద్ర రూట్ లో రోజూ టిప్పర్లు, బస్సులు, ఆటోలు ద్విచక్ర వాహనాలు తిరుగుతుంటాయి. ప్రస్తుతం ఈ రహదారి కూడా పలుచోట్ల గోతుల మయమై వాహనాలు తిరిగేందుకు ఇబ్బంది కరంగా తయారైంది. గతంలో ఈ గుంత ప్రదేశంలో తాత్కాలిక మరమ్మతు చేసి వదిలివేయడంతో అది పెద్ద గుంతగా మారింది. దీనితో ఈ గుంత దాటే ప్రయత్నంలో పలువురు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇటీవల ఒక స్కూటీపై వెళ్తున్న మహిళ ఈ గుంతలో పడిపోయింది. అలాగే రాత్రి వేలలో గుంత లోతు తెలియక పలువురు వాహన దారులు ప్రమాదానికి గురవుతున్నారు. పవిత్ర మైన ఆలయాలు ఉన్న సముదాయంలో నిత్యం రోడ్డు పైకి మురుగు నీరు రావడం కనబడుతున్న అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఈ జంక్షన్ కు సమీపంలో ఒక ప్రయివేట్ భవనంలో నిర్వహిస్తున్న జ్యోతి భా పూలే పాఠశాలలో మురుగు నీరు వెళ్లేందుకు సరైన సదుపాయాలు లేక ఇలా రోడ్డు మీదకు వదిలేస్తున్నారానే పలువురు అంటున్నారు. ఇదే కాకుండా సంతబొమ్మాళి గ్రామం నుంచి వచ్చే మురుగు నీరు కోసం ఇటీవల నిర్మించిన కాలువ కూడా కోవెల జంక్షన్ ముందు అసంపూర్తిగా వదిలి వేయడంతో ఊరు మురుగు నీరు కూడా ఈ రహదారి పైనుండి ప్రవహిస్తుందని వాదన కూడా ఉంది. డిపిఎన్ రహదారి ఇంత ప్రమాద కరంగా మారిన సంబంధిత ఆర్ అండ్ బి శాఖ అధికారులలో కనీసం చలనం లేదనే విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, సంతబొమ్మాళి గ్రామ పంచాయతీ పెద్దలు అధికారులు స్పందించి ఈ మురుగు నీరు వెళ్లేందుకు సరైన దారి చూపించాలని పలువురు వాహన చోదకులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## స్నేహితుడుకి ఆర్థిక సాయం అందజేత



కోటబొమ్మాళి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : మండలం గొలెంపేట (కామేశ్వరిపేట) గ్రామానికి చెందిన చింతా రమణమూర్తికి తన చిన్ననాటి స్నేహితులు రూ. 31వేలు ఆర్థిక సహాయంను మంగళవారం అందజేశారు. రమణమూర్తి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మతి చెందడంతో పెద్ద కర్మ ఇతర ఖర్చులు నిమిత్తం ఈ ఆర్థిక సహాయం అందజేశారు. తనతో పాటు జర్జంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు చదువుకున్న బమ్మిడి రామారావు, బొంతల రాజు, రెల్ల శంకర్, తాండ్ర అప్పలనాయుడు, జోగల మురళి, పట్నాన ఆశ్వరరావు ఈ ఆర్థిక సహాయం అందజేశారు.

## విద్యతోనే రాష్ట్రం సమగ్ర అభివృద్ధి : ఎమ్మెల్యే



జలుమూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: జలుమూరు కేజీబీవీ గురుకుల పాఠశాలలో 212.02 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను స్థానిక ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తి మంగళవారం సాయంత్రం ప్రారంభించినట్లు కేజీబీవీ ప్రిన్సిపాల్ ఏ.యశోద పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. విద్యతోనే రాష్ట్రము సమగ్ర అభివృద్ధి చెందుతుందని గుర్తించి కూటమి ప్రభుత్వం విద్యకి అధిక ప్రాధాన్యతనిచ్చి, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, శతశాతం ఫలితాలను సాధించేందుకు ఉపాధ్యాయులు నిరంతరము కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు కూడా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేందర్ నాయుడు, చల్లవానిపేట, అల్లాడ పిఎసిఎస్ అధ్యక్షులు దుంగ స్వామి బాబు, వెలమల చంద్రభూషణ్ రావు, పర్లాం డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ కింజరాపు సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం, మాజీ మార్కెట్ చైర్మన్ మునుకోటి రాంబాబు, ఎంపిడిఓ బంట్రోతు చిన్నమ్మడు, ఎమ్మార్వో జె రామారావు, మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎం వి ఆర్ ఎస్ ప్రసాదరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గుత్తిందారుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## బుడగరాయి డిప్యూటీ వార్డెన్‌కు షోకాజ్ నోటీసు



సీతంపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : సీతంపేట ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బుడగరాయి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. మెనూ సక్రమంగా అమలు చేయకపోవడంపై పీవో ఆగ్రహం వ్యక్తం చేస్తూ డిప్యూటీ వార్డెన్ కు షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఈ సందర్భంగా భోజనం నాణ్యతను పరిశీలించి, రుచి చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. స్టోర్ రూమ్‌లో సరుకులను పరిశీలించి పండ్లు లేకపోవడంపై ప్రశ్నించారు. రికార్డ్స్ పరిశీలించారు. మెనూ సక్రమంగా అమలు చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీఓ జి చిన్నబాబు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## ముస్తాబు గ్రామంగా కురిసింగి : కలెక్టర్



సీతంపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : మండలం లోని కురిసింగి గ్రామాన్ని ముస్తాబు గ్రామంగా తయారు చేయుటకు చర్యలు తీసుకుంటున్నామని ఐటిడిఎ పీవో పవార్ స్వప్నిల్ అన్నారు. మంగళవారం ఆ గ్రామాన్ని సందర్శించి ముస్తాబు గ్రామంగా తయారు చేయుటకు అవసరమైన సూచనలను గ్రామస్తులకు అందించారు. గ్రామాన్ని ముస్తాబుగా తయారు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీఓ జి.చినబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



ఆమదాలవలస, ఏప్రిల్ 7 (ప్రభాతవార్త) : ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో అసరా నిలుస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి, మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. ఆమదాలవలస నియోజకవర్గం లోని నాలుగు మండలాల పరిధిలోని బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకేసారి ఆరు మంది లబ్ధిదారులకు నిధులు తీసుకువచ్చి నిస్సహాయులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న, మరణించిన కుటుంబాలకు సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అనేక కుటుంబాలకు లక్షలాది రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని ప్రమీల వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలంలోనే అత్యధిక నిధులను తీసుకువచ్చి పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ కృషితో పెద్ద ఎత్తున నిధులను తీసుకువచ్చి బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతున్నదని అన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ తమ్మినేని గీత, రాష్ట్రకాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు బోయిన సునీత, తమ్మినేని అమర్నాథ్, నాగళ్ళ మురళి, బరాటం వైకుంఠరావు, పి వి కే రాజు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాంజలి పథకంతో మౌలిక సదుపాయాల కల్పన : డీఈవో



వీరఘట్టం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో అమలవుతున్న విద్యాంజలి పథకం ద్వారా పాఠశాలల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, విద్యా వనరులు, సేవల వివరాలను ఈ నెల 15వ తేదీ లోపు తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా విద్యా శాఖాధికారి మరియు అదనపు పథక సమన్వయ కర్త పి.బ్రహ్మాజీరావు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, విద్యా కమిటీ సభ్యులకు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు ప్రతి పాఠశాల ప్రదానోపాధ్యాయులు తమ లాగిన్ వివరాలను ఉపయోగించి, విద్యాంజలి పోర్టల్లో పాఠశాలకు అవసరమైన అంశాల జాబితాను సమగ్రంగా అప్లోడ్ చేయాలన్నారు. మరిన్ని వివరాల కోసం సంబందిత జిల్లా మరియు మండల విద్యాశాఖ కార్యాలయాలను సంప్రదించాలని అన్నారు. ఈ పోర్టల్ ద్వారా నగదు విరాళాలు స్వీకరించబడవని, కేవలం వస్తువులు, సేవల రూపంలో మాత్రమే సహకారం అందించాలని ఆయన స్పష్టం చేశారు.

## ఆరోగ్య సిబ్బందికి సత్కారం



రాజాం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త: ప్రజలకు సకాలంలో మంచి సేవలు అందించడం, వారి ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయడం చాలా సంతృప్తినిస్తుందని వైద్యాధికారి డాక్టర్. రెడ్డి స్వాతి అన్నారు. నెలవారి ఆశా డే సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,తెర్లాం ఆవరణలో నిర్వహిస్తున్న సమావేశంలో డాక్టర్. స్వాతి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభావతి జాగృతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సమాజానికి నిరంతరం సేవలందిస్తున్న ఆరోగ్య సిబ్బందిని ఘనంగా సత్కరించడం హర్షణీయమని అన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు రోటేరియన్ ఎస్.వసంతరావు మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది అనేది సమాజానికి నిజమైన సేవకులని, గ్రామీణ ప్రాంతాల్లో వారి సేవలు అమూల్యమైనవనీ, అలాగే ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలో ఆరోగ్య సిబ్బంది పాత్ర అత్యంత ముఖ్యమని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి వారి కృషి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. మెడికల్ ఆఫీసర్ పి.వంశీ కృష్ణ మాట్లాడుతూ తమ సిబ్బంది సేవలను గుర్తించి సత్కరించినందుకు ట్రస్ట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్.జి. కుషల్ చైతన్య, సామాజిక ఆరోగ్య అధికారి బి. భాస్కరరావు, పబ్లిక్ హెల్త్ నర్స్ ఓ. శాంతికుమారి,సీనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఒకటి నుంచి హౌసింగ్ సెన్సెస్ : కలెక్టర్



వీరఘట్టం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: మే 1 నుండి మే 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా హౌసింగ్ సెన్సస్ (గృహ గణన) కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జనగణనలో ప్రజల భాగస్వామ్యం పెంచేందుకు ప్రభుత్వం స్వీయ గణన సదుపాయాన్ని ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ప్రజలు తమ ఇంటి వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో తన మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యి నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందని తెలిపారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ పోర్టల్ 15 రోజుల పాటు అందుబాటులో ఉంటుందని, ఈ కాలంలో ప్రతి కుటుంబం తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. మొబైల్ నంబర్ ద్వారా లాగిన్ అయ్యి అవసరమైన సమాచారాన్ని సులభంగా నమోదు చేయవచ్చని, పోర్టల్‌లో ఇంగ్లీష్, హిందీతో పాటు అనేక ప్రాంతీయ భాషలు అందుబాటులో ఉంటాయన్నారు.

## వర్షపు నీటిని సంరక్షించుకోవాలి



కోటబొమ్మాళి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : గ్రామాల్లోని సాగునీటి సంఘాల సభ్యులు వర్షపు నీటి సంరక్షణకు బాధ్యతయుతంగా తీసుకోవాలని గోవిందపురం డీసీ కర్రి అప్పారావు అన్నారు. మంగల వారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమం ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అశయం మేరకు 100 రోజులు ప్రణాళికలో మనమందరం భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ నెల 6 నుంచి 15 వరకు గ్రామాల్లో ముఖ్యమైన పనులు గుర్తించాలని ఆయన కోరారు. ఈ ప్రణాళికలో చెరువు గట్లు పనరుద్దణ, చెరువు షప్లలు నిర్మాణం, మరమ్మత్తులు తదితర పనులన్ని చేసుకోవచ్చునని అయన అన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ముందుకు వెళ్ళాలని ఆయన అశాభావం వ్యక్తం చేశారు. గ్రామాల్లోని ఇంజనీరింగ్ సహాయకులు ఈ అభివృద్ధి పనులు ద్వారా రైతులకు అభివృద్ధికి దోహదపడా లని అయన అకాక్షించారు. టెక్కలి డీఎల్‌డీవో అలివేలు మంగమ్మ, ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్, మండల ఇంజనీరింగ్ అధికారి అంజిత్‌కుమార్, వంశధార డీఈ ఎస్. శ్రీనివాసరావు, ఏఈ ధర్మాన లోకేష్, మండల వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ టి.గౌతమి, పశువైద్యా ధికారి ప్రజ్ఞచైతన్య, ఎంపీటీసీ పట్ట సింహాచలం, కిష్టుపురం, కొత్తపల్లి నీటి సంఘం అధ్యక్షులు రమణ మూర్తి, సిమ్మ సింహాచలం, తదితర గ్రామాల నీటి సంఘాల నాయకులు, కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

9న విద్యుత్ సమస్యల పరిష్కార వేది

పాతపట్నం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : పాతపట్నం విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలోని వినియోగదారుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఈ నెల 9వ తేదీ (గురువారం) విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. పాతపట్నంలోని కేఎస్‌ఎం ప్లాజాలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుందన్నారు.



vzm15:8vzm15.qxd 07-04-2026 22:11 Page 1



## 15 నుంచి గ్రామసభలు : ఎంపీడీవో



మెరకముడిదాం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త : ఈనెల 15 నుండి మండలంలో ఉన్న 29 పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి జి భాస్కరరావు తెలిపారు. ఈనెల 15న బైరిపురం, జి. మర్రివలస, గర్భాం, గరుగుబిల్లి, గొల్లలవలస, కొర్లాం, సోమలింగాపురం ఉత్తరావిల్లి, ఈనెల 16న భీమవరం బుధ రాయవలస గొట్టిపల్లి, శ్యామయ్యవలస, ఎం. గదభవలస, ఊటపల్లి, ఈనెల 17న బిల్లల వలస మెరకముడిదాం, నరసయ్యపేట పెదపూతికవలస, పులిగుమ్మి, సిరి దేవిపురం, 18న ఇప్పలవలస, కొండ లావేరు ఎం. రావివలస, రాచగుమడాం రామయ్య వలస యాడిక, 20న చెల్లాపురం, చిన బంటుపల్లి శాతం వలస పంచాయితీల్లో నిర్వహించనున్న గ్రామ సభలకు సంబంధిత అధికారులు, ఆయా గ్రామప్రజలు హాజరుకావలసిందిగా మండల అభివృద్ధి అధికారి తెలిపారు.

## రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలతో రైతులకు గౌరవం



కురుపాం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త: రైతు ఫోటోతో పాటు ప్రభుత్వ రాజముద్రను కలిగి ఉన్న నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేసి రైతుల గౌరవాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గౌరవం పెంచారని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. మంగళవారం కురుపాం మండలం పెదగొత్తిలి గ్రామంలో నిర్వహించిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని రైతులకు పాస్ పుస్తకాలను అందజేశారు. గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఫోటోతో జారీ చేసిన భూమి పాస్ పుస్తకాలను రద్దు చేసి, కూటమి ప్రభుత్వం రైతు ఫోటోతో పాటు ప్రభుత్వ రాజముద్ర, క్యూఆర్ కోడ్ కలిగిన నూతన పాస్ పుస్తకాలను జారీ చేయడం గర్వకారణమనిన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత భూముల రీ-సర్వే ప్రక్రియను పూర్తిచేసి, స్పష్టమైన హక్కులతో రైతులకు పాస్ పుస్తకాలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. తమ భూమికి తమ ఫోటోతోనే పాస్ పుస్తకాలు అందడం వల్ల రైతులకు మరింత భరోసా, గౌరవం కలిగిందని ఆమె అన్నారు. తహసీల్దార్ జయ మండల కన్వీనర్ కె.వి. కొండయ్య, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంజిత్ కుమార్ నాయకో, మాజీ ఏఎంసి చైర్మన్ కోలా రంజిత్ కుమార్, స్థానిక మాజీ సర్పంచ్ లోకన్నాథ, నాయకులు కడాయి, శంకర్, సుకేష్ చంద్ర పండా, ప్రదీప్, సుబ్బలక్ష్మి, మంజువాణి కూటమి నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూశాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఆంధ్రుల ఆత్మగౌరవానికి దక్కిన విజయం : ఎమ్మెల్యే కోళ్ల



లక్కవరపుకోట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త : రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతికి చట్టపరమైన గుర్తింపు లభించడం చారిత్రాత్మకమని, ఇది ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవ విజయమని ఎస్.కోట నియోజకవర్గ శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014ను సవరిస్తూ కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ సవరణ చట్టం2026కు గౌరవ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదముద్ర వేయడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.2024 జూన్ 2 నుంచి అమరావతిని రాష్ట్ర రాజధానిగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం ద్వారా ఇకపై అమరావతిని ఏ శక్తీ కదల్చలేనంతగా చట్టబద్ధమైన రక్షణ లభించిందని, ఏపీ శాసనసభ చేసిన తీర్మానాన్ని గౌరవించి, పార్లమెంటు ఉభయసభల్లో బిల్లును ఆమో దింపజేసి, చట్టరూపం కల్పించిన గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆమె అన్నారు. గత కొన్నేళ్లుగా అమరావతి విషయంలో ఎన్నో అడ్డంకులు, కుట్రలు ఎదురైనా వెనకడుగు వేయకుండా, రైతుల పక్షాన నిలబడి పోరాడిన మన ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టుదలకు దక్కిన ఫలితంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాజధాని నిర్మాణంలో అండగా నిలుస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి, అమరావతి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేష్‌కి ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.



## ప్రకృతి వ్యవసాయంపై కార్యకర్తలకు శిక్షణ

గరుగుబిల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త : తోటపల్లి జట్టు ట్రస్ట్ ప్రాంగణంలో కురుపాం, సాలూరు, మక్కువ, పాచిపెంట మండలాలకు చెందిన ప్రకృతి వ్యవసాయ కార్యకర్తల మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా రెండోరోజు శిక్షణలో పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ శాఖ సహాయకులు, ఉద్యాన శాఖ సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కలిసికట్టుగా పని చేయాలన్నారు. అందరం కూడా రైతులు కోసమే పని చేయాలనీ, రైతులకు మనం ఉన్నాం అనే ధైర్యం రావాలన్నారు.సమష్టిగాగా అందరం కలిసి పనిచేస్తే గ్రామాల్లో మార్పు జరుగుతుందన్నారు. రైతు సేవా కేంద్రాలలో ఎక్కువ మొత్తంలో (ఇన్పుట్స్) ఘన, ద్రవ జీవామృతాలు కాషాయాలు తయారీ మొదలగు కార్యక్రమాలు చేసినప్పుడు ఎక్కువ మంది మహిళలు రైతులు పాల్గొన్నచో మన కార్యక్రమాలు సులభంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో యంగ్ ప్రొఫెషనల్ జగదీష్ ,ఎన్ఎఫ్ఏలు శారద, బి.అన్నపూర్ణ, గణేష్‌చంద్ర, శ్రీరామ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రంగాపురంలో డీఎస్పీ గోవిందరావు పర్యటన



లక్కవరపుకోట, ఏప్రిల్ 7, ప్రభాత వార్త : మండల కేంద్రంలో రంగాపురం గ్రామంలో అట్రాసిట్ కేస్‌పై డిఎస్పి ఆర్. గోవిందరావు సోమవారం గ్రామం లో పర్యటించి విచారణ చేశారు. మార్చి 21రంగాపురం గ్రామంలో దళిత వర్గానికి చెందిన అప్పికొండ సముద్రం పై వేపాడ మండలం సోంపురం గ్రామానికి చెందిన కాపు కులస్తుడు గుమ్మడి సురేష్ కులం పేరుతో దూషించి దాడి చేయడంతో అప్పికొండ సముద్రం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినందున స్థానిక ఎస్సై సిహెచ్ నవీన్ పడాల్ కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారు. ఇందులో భాగంగా డిఎస్పి విచారణ చేపట్టారు. ఈ విచారణ సందర్భంగా గ్రామంలో ఉన్న అగ్ర కులస్తులు డిఎస్‌పితో గ్రామం పరిస్థితి నీ గూర్చి ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో దళితులపై తరచుగా దాడులు జరుగుతుండడంతో గ్రామంలో ఉన్న దళితులంతా భయభ్రాంతులకు గురవుతున్నామని స్థానిక దళితులు డిఎస్పితో మొరపెట్టుకున్నారు. పోలీస్ యంత్రాంగం పటిష్టంగా చర్యలు చేపట్టినప్పటికీ ఈ గ్రామంలో దళితులపై దాడులు జరుగుతూనే వస్తున్నాయని డిఎస్పీకి విన్నవించారు. ఈ సందర్భంగా డీఎస్పీ గోవిందరావు మాట్లాడు తూ దర్యాప్తు చేపట్టిన అనంతరం ముద్దాయిని పట్టుకొని కఠినమైన చర్యలు చట్టరీత్యా తీసుకొని శిక్ష వేస్తామని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి దాడులు జరక్కుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ విచారణ సందర్భంగా బి.ఎస్.పి ఎస్ కోట నియోజకవర్గం అధ్యక్షులు దేందేటి దేవుడు మాట్లాడుతూ ఇటువంటి దాడులు భవిష్యత్తులో జరిగితే ఊరుకునే ప్రసక్తి లేదని డిఎస్పీతో విన్నవించారు. ముద్దాయిని వెంటనే పట్టుకొని కఠిన చర్యలు చేపట్టాలని డీఎస్పీని కోరారు.ఈ ఎస్సై సిహెచ్ నవీన్ పడాల్, పోలీస్ యంత్రాంగం, బి ఎస్ పి నియోజకవర్గం బోని వెంకటరమణ, బీఎస్పీ జనరల్ సెక్రెటరీ వై నాగేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వ్యవసాయ విద్యుత్ మీటర్ల కోసం రైతులు ఎదురుచూపు



దత్తిరాజేరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త : గత వైసిపి ప్రభుత్వంలో కే కొత్తవలస రెవెన్యూ పరిధిలో రెండు వ్యవసాయ బోర్లు మంజూరు అయ్యాయని విద్యుత్ సరఫరా కోసం ఫారం వన్ టు త్రీ దరఖాస్తు తాసిల్దార్ కార్యాలయంలో మంజూరు చేసి భూగర్భ జల కార్యాలయ అధికారి రెండు బోర్లు మంజూరు చేశారని వ్యవసాయ బోరుకి విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తు విద్యుత్ కార్యాలయం అసిస్టెంట్ ఇంజనీర్.కీ అందజేసి సుమారు రెండు సంవత్సరాలు దాటిన ఇంతవరకు వ్యవసాయ విద్యుత్ మీటర్లు ఇవ్వలేదని రైతులు గెంజి లక్ష్మి మడక సింహాచలం అన్నారు. దరఖాస్తు తీసుకుని సంవత్సరం తర్వాత కరెంటు స్తంభాలు వేశారు స్తంభాలు వేసి సంవత్సరం దాటుతున్న విద్యుత్ కనెక్షన్ కానీ డిపిలు గాని ఇవ్వలేదు అన్నారు కార్యాలయం చుట్టూ కాళ్ళు అరిగేలా తిప్పించుకుంటున్నారు తప్ప పనిచేయడం లేదని రైతులు గగ్గోలు పెడుతున్నారు. మీటర్లకు డబ్బులు కట్టి సుమారు రెండు సంవత్సరాల దాటుతున్న ఇ ప్పటికీ వ్యవసాయ విద్యుత్ మీటర్లు బిగించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎవరు విద్యుత్ మీటర్ కి వాళ్ళకి బిగిస్తానని రైతులు వద్ద డబ్బులు తీసుకొని ఇప్పుడు తీరా ఇద్దరుకి ఒకటి ముగ్గురుకీ ఒకటి అని కాకమ్మ.కథలు చెప్పతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ముగిసిన సెల్ఫ్ డిఫెన్స్ కోర్సు తరగతులు



నెల్లిమర్ల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త : ఇక్కడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత 30 రోజులు కొనసాగిన సెల్ఫ్ డిఫెన్స్ కోర్సు మంగళవారం ముగిసింది. 90 మంది విద్యార్థినిలు పాల్గొని క్రమశిక్షణతో కోర్సు ను పూర్తి చేసిన సందర్భంగా జి.సుశీలకు కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తరుపున ట్రైనింగ్ అధికారి పాండు రాజు ఎల్లో బెల్ట్ ను ప్రధానం చేశారు. మారుతున్న కాలంలో సెల్ఫ్ డిఫెన్స్ కోర్సులు మహిళా విద్యార్థినిలకు చాలా ఉపయోగపడతాయని వీటిని ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్పాన్సర్ చేయగా ఇక్కడి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్వహించింది. ఈ కోర్సును 30 రోజులు పాటు నిర్వహించగలిగామని, ఈ సందర్భంగా ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌కు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, సెల్ఫ్ డిఫెన్స్ కోసం ట్రైనీలు పాల్గొన్నారు.

## మన ఆరోగ్యం మన చేతుల్లోనే : డీఎంహెచ్‌వో




పార్వతీపురం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త : మన ఆరోగ్యం కేవలం మన మీదే ఆధారపడి ఉంటుంది అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా భాస్కరరావు అన్నారు. మంగళవారం ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖా ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రి జంక్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ఆరోగ్య సూత్రాలు వివరిస్తూ ఆరోగ్యం పై సురక్షితంగా ఉండాలని కోరారు. డా భాస్కరరావు మాట్లాడుతూ రంగు రంగుల ఆహారం, రసాయనాలతో మాగబెట్టిన మామిడి,అరటి, బొప్పాయి పండ్లు తింటే ఆరోగ్యానికి హానికరం అని అన్నారు. రసాయనాలు లేని సహజ సిద్ధమైన ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వడం,రోజుకి కనీసం 30 నిమిషాలు నడక లేదా వ్యాయామం, మానసిక ప్రశాంతత, ఒత్తిడి తగ్గించుకోడానికి ధ్యానం లేదా నచ్చిన వ్యాపకం అలవాటు చేసుకోవడం మన ఆరోగ్యం మన బాధ్యత. ఆరోగ్యమే మహా భాగ్యం అనే సూక్తిని మనం ఎప్పటినుంచో వింటున్నాం. ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి, కలుషిత ఆహారం, మానసిక ఒత్తిడి వల్ల అనేక కొత్త కొత్త రోగాలు వస్తున్నాయి. ఆరోగ్య సూత్రాన్ని జీవిత కాలం ప్రజలు ఆచరించిన మంచి ఆరోగ్యం పొందవచ్చని అన్నారు. ఆరోగ్య అలవాట్లు ఆచరించడం,వారంలో 5 రోజులు కనీసం 30 నుండి 60 నిమిషాలు వ్యాయామం చేయడం, స్థానికంగా చౌకగా, తేలికగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తినడం, వ్యక్తిగత, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఆహారం, నీరు, గాలి మనం కలుషితం చేయకుండా ప్రతీ ఒక్కరూ బాధ్యతగా ఉండడంవల్ల మనం మన సమాజంలో మనవాళ్ళందరికీ ఆరోగ్యం ఇచ్చే వాళ్ళం అవుతాం అని అన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు జగన్మోహనరావు, సూర్యనారాయణ, వినోద్ కుమార్, సూర్య కౌశిక్ జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి, డెమోలు,ప్రసాద్,గిరి, ఆరోగ్య ఆశా కార్యకర్తలు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మిమ్స్‌లో ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం




నెల్లిమర్ల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త : ప్రపంచ ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకొని స్థానిక మిమ్స్ వైద్య కళాశాలలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది థీమ్‌కు అనుగుణంగా ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా నిమ్స్ వైద్య కళాశాల నుంచి వేణుగోపాలపురం గ్రామం వరకు వాక్‌థాన్ నిర్వహించారు. ఈ వాక్‌థాన్‌లో సుమారు 100 మంది ఎంబీబీఎస్ విద్యార్థులు పాల్గొని ఆరోగ్యంపై అవగాహన కలిగించే నినాదాలను గట్టిగా వినిపించారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం – మన హక్కు", ఆరోగ్యమే మహాభాగ్యం", నిరోధమే ఉత్తమ వైద్యం" వంటి నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవల ప్రాముఖ్యత, నిరోధక వైద్యం, శుభ్రత, సమతుల్య ఆహారం అవసరాన్ని తెలియజేశారు. ప్రజల ఆరోగ్య రక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యతను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, వైద్యులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం మనందరికీ ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకునే అవకాశమని. ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండే సమాజాన్ని నిర్మించడానికి మనమందరం కలిసి కృషి చేయాలి" అని తెలిపారు. విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన కళాశాల మేనేజ్‌మెంట్, డీన్, డైరెక్టర్‌కు కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

## మూడు, నాలుగు పంచాయతీలకు ఒక్కరే ప్రత్యేక అధికారి

గరివిడి, ఏప్రిల్ 7, ఏప్రిల్ 7, ప్రభాతవార్త : మూడు, నాలుగు పంచాయతీలకు ఒక్కరే ప్రత్యేక అధికారి గా ప్రభుత్వం నియామకం చేయడంతో ప్రత్యేక అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటారా అనే సందేహం సర్వత్రా వినిపిస్తోంది. ఒక్కో అధికారి తమ సొంత శాఖ విధులతోపాటు పంచాయతీ ప్రత్యేక అధికారి బాధ్యతలు నిర్వర్తించాల్సిన పరిస్థితిలో ఏ మేరకు విధులు నిర్వహిస్తారనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఏవిధంగా ఆయా పంచాయతీ ప్రజలకు అందుబాటులో ఉంటారనే అంశం పై ప్రజల్లో చర్చ సాగుతోంది. ప్రధానంగా ఒక్కో అధికారికి మూడు నుండి నాలుగు పంచాయతీ లకు ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు అప్పగిస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. తాము నిర్వర్తించే శాఖకు తోడు అదనపు బాధ్యతలు పంచాయతీ బాధ్యతలు.అయితే ఒక్కో పంచాయతీ కి ఒక్కో అధికారి అయితే కొంత మేరకు విధులు నిర్వర్తించే అవకాశం ఉంటుంది. అలా కాకుండా సొంత శాఖ,ఆపై మండల కేంద్రానికి దూరంగా ఉండే మూడు నుండి నాలుగు పంచాయతీలకు అదనపు బాధ్యతలు అప్పగింత. ఈ పరిస్థితిలో అధికారులకి దూరంతో పాటు భారమయ్యే స్థితిలో వారు ఏవిధంగా విధులు నిర్వహిస్తారు. ఏవిధంగా బాధ్యతలు నిర్వర్తిస్తారనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. గరివిడి మండల భౌగోళిక స్వరూపం చూస్తే ఒక్కో పంచాయితీ ఒక్కో మూల ఉంటుంది. కొండ పాలెం ప్రత్యేక అధికారి 15 కిలోమీటర్లు దూరంలో కోనూరు కి ప్రత్యేక అధికారి, అలాగే ఏనుగు వలస ప్రత్యేక అధికారి 16 కిలోమీటర్లు దూరంలో ఉన్న అర్థమూరు కి ప్రత్యేక అధికారి కావడంతో ఇక్కడ అక్కడ విధులు ఆపై సొంత శాఖ బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంది. దీనివలన ప్రజానీకం కి ప్రత్యేక పాలనలో అధికారులు సేవలు వారు ఆశించిన స్థాయిలో అందే అవకాశం ఉండే అవకాశం లేదని ప్రజలు మనోవాలు భట్టి తేటతెల్లం అవుతోంది. ప్రత్యేక పాలనతో ప్రజలకు,మేలైన,మెరుగైన పాలన ఆశించిన ప్రజలకు ఆ మేరకు సేవలు అందడం అందనంత దూరమయ్యే పరిస్థితి ఏర్పడటం బాధాకరం.ప్రజానీకానికి అందుబాటులో ఉండే అవకాశం ఉంటుంది.

## ఆంధ్రా, ఒడిశా సరిహద్దులో సారా స్థావరాలపై దాడులు



కురుపాం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త : ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు గ్రామాలలో ఒరిస్సా పోలీసులతో కలిసి దాడులు నిర్వహించినట్లే ప్రొహిబిషన్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం నవోదయం 2.0 కార్యక్రమంలో అమలులో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ బి.శ్రీనాథుడు ఆదేశములు మేరకు ఏ ఇ ఎస్ ఏ .సంతోష్ ఆధ్వర్యం ఆంధ్ర ఒడిస్సా సరిహద్దులో గల నాటు సారా తయారీ స్థావరాలు కలిగిన సందుబడి గ్రామంలో ఒడిస్సా ఎక్సైజ్ శాఖతో కలిసి సంయుక్త దాడులు నిర్వహించినట్లు తెలిపారు.నాటు సారా తయారీ కోసం సిద్ధంగా ఉంచిన 26,000 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు .రవాణాకు సిద్ధంగా ఉంచిన 420 లీటర్ల నాటు సారాను , 50 కేజీలు అమ్మోనియా ను స్వాధీనం చేసుకునీ వాటితో సంబంధం ఉన్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి ఒడిస్సా ఎక్సైజ్ అధికారులకు అప్పగించామని తెలిపారు. ఈ దాడుల్లో పార్వతీపురం టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ వివిఎస్ శేఖర్ బాబు, బోర్డర్ మొబైల్ పార్టీ పాలకొండ, సీతానగరం, రాజాం, చీపురుపల్లి, ఎక్సైజ్ స్టేషన్ల సిబ్బంది, విజయనగరం ఎన్ఫోర్స్ మెంట్ సిబ్బంది, కురుపాం ఎస్ ఐ జె రాజశేఖర్ , సిబ్బంది పాల్గొన్నారు. నాటు సారా పై సరిహద్దులో నిరంతర నిఘా పెడుతున్నామని, ఈ క్రమంలో ప్రజలు నాటు సారా తయారీ రవాణా, అమ్మకాలు చేసే వారిపై ఫిర్యాదులు 6302936599 ఫోన్ నెంబర్ కు తెలియజేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## బియ్యం లారీ బోల్తా.. నిలిచిన ట్రాఫిక్



పాచిపెంట, ఏప్రిల్ 7, ప్రభాత వార్త : ఛత్తీస్గఢ్ నుండి ఆంధ్ర వస్తున్న బియ్యం లో లారీ సోమవారం రాత్రి పాచిపెంట మండలం కంకణపల్లి ఘాట్ రోడ్‌లో బోల్తా పడడంతో ఇరువైపుల వచ్చిన వాహనాలు నిలిచిపోయాయి. సాలూరు రూరల్ సిఐ రామకృష్ణకి సమాచారం తెలియడంతో తమ సిబ్బందితో అప్రమత్తమై సంఘటన స్థలంకి పాచిపెంట ఏఎస్ఐ ముసలి నాయుడు పోలీసులు సాలూరు రూరల్ సీఐ రామకృష్ణ రూరల్ ఎస్సై రవీంద్ర సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ క్లియరెన్స్‌కి ప్రయత్నించారు. సంఘటన స్థలంలో డ్రైవరు కనిపించకపోవడంతో పోలీసులు ఇబ్బంది పడ్డారు. అర్ధరాత్రి కావడంతో లారీ రోడ్డుకు అడ్డుగా ఉన్న బియ్యం లోడు లారీని ఎత్తివేయడానికి క్రేన్లు దొరకక (రాత్రి సమయం కావడంతో) ఎవరు అందుబాటు లేకపోవడం వలన ఇబ్బంది కలిగింది. సీఐ చొరవ తో లారీలో ఉన్న బియ్యం బస్తాలను తీయటానికిఎవరు ముందుకు రాకపోవడంతో సీఐ తన సిబ్బంది కలిసి బియ్యం బస్తాలు లారీల నుండి బయటికి తీయడంతో ట్రాఫిక్ లో ఉన్న కొంతమంది వచ్చి సహాయం చేశారని పలువురు ప్రయాణికులు తెలిపారు. మంగళవారంఉదయం ఏడు గంటలకు లోపల ట్రాఫిక్ క్లియర్ చేసి రాకపోకలు కొనసాగించారు. అర్ధరాత్రి కావడం వలన ఇరువైపులు నుండివచ్చిన వాహనాలదారులు బస్సులో ప్రయాణికులు ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.



# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

## మున్సిపల్ హైస్కూల్‌ను తనిఖీ చేసిన కలెక్టర్



సాలూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త : సాలూరు పట్టణ మున్సిపల్ హై స్కూల్ ను జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు.అలాగే విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనం మెనూ తప్పనిసరిగా పాటించాలని అలాగే నిర్లక్ష్యం వహించి నాణ్యత లోపం ఉంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు పాఠశాలలో విద్యా బోధన ఇంకా సౌకర్యాలు అలాగే ముస్తాబు వంటి కార్యక్రమ పురోగతిని ఆయన స్వయంగా పరిశీలించారు. అంతేకాకుండా పాఠశాలలో ఉన్న డిజిటల్ తరగతులు ఇంకా స్మార్ట్ బోర్డుల ద్వారా విద్యా బోధన గురించి విద్యార్థులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి,పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు : ఎస్ఐ




లక్కవరపు కోట, ఏప్రిల్ 7, ప్రభాత వార్త : యువత బెట్టింగ్ ఆప్ ల జోలికి వెళ్లి ఆర్థికంగా చితికి పోయి జీవితంను నాశనం చేసుకోవద్దని అలాగే క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు అని ఎల్. కోట ఎస్ఐ నవీన్ పడాల్ బెట్టింగ్ వేసే వాళ్ళను హెచ్చరించారు పోలీసుల నిఘా ఎల్లప్పుడూ ఉంటుంది అని యువత దురాశ తో ఈజీ మనీ కోసం చట్ట వ్యతిరేక ఆటలు బెట్టింగ్ లు ఆడి సమస్యలు కొని తెచ్చుకోవద్దు అని సూచించారు. జిల్లా ఎస్ పి దామోదర్ ఆదేశాలు మేరకు బెట్టింగ్ యాప్ ల జోలికి వెళ్లకుండా ఉండేందుకు డి ఎస్ పి ఆర్ గోవింద రావు ఆధ్వర్యంలో గ్రామాలలో అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## గ్రామాల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండాలి



కొమరాడ, ఏప్రిల్ 7, ప్రభాత వార్త: గ్రామాల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి. జగన్ మోహన్ రావు సూచించారు. కొమరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశ డే కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొని ఆరోగ్య కార్యక్రమాలు, వైద్య సేవలపై సమీక్ష జరిపారు. గర్భిణీ ల్లో హైరిస్క్ ఆరోగ్య సమస్యలను సకాలంలో గుర్తించాలని, ఆయా గ్రామాలలో ఏ విధమైన హైరిస్క్ సమస్యలు గుర్తించారు, అలాగే హైరిస్క్ గర్భిణీలకు అందజేస్తున్న వైద్య సేవలపై సమీక్షించారు. పీహెచ్సి ప్రసావాలు పై దృష్టి సారించాలన్నారు. వేసవి రీత్యా ఎక్కడా ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆరోగ్య కేంద్రాలు మరియు అన్ని గ్రామాలలో ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఓఆర్ఎస్ వినియోగించు విధానము, వేసవిలో తలెత్తే సమస్యలు,తీసుకోవలసిన జాగ్రత్తలపై డాక్టర్ జగన్మోహన్ రీ ఓరియెంటేషన్ కల్పించారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచిస్తూ, ఎన్.సి.డి సర్వే పై ఆరా తీశారు. వసతి గృహ విద్యార్థుల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ జి. దేవేంద్ర, ఆరోగ్య పర్యవేక్షకులు నరసింగరావు, విజయనిర్మల,వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ



కురుపాం, ఏప్రిల్ 7,ప్రభాతవార్త : 202425 ఆర్థిక సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వివిధ శాఖల ఆధ్వర్యంలో ఖర్చు చేసిన 26కోట్ల ,51లక్షల 70వేల రూపాయలకు మండలంలోని 23 పంచాయతీలలో సామాజిక తనిఖీ బృందం తనిఖీ చేపట్టిన అనంతరం మంగళవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక ప్రిసైడింగ్ అధికారి ,డ్వామా పిడి కె.రామచంద్రరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ ఆర్పీ ఈ .పున్నపు నాయుడు మాట్లాడుతూ 23పంచాయతీ లలో ఉపాధి హామీ3224 , పంచాయతీ రాజ్59, ఐటిడిఎ4156 ,అటవీశాఖ 01 మొత్తం3290 పనులు కు గాను వేతనదారులకు 20కోట్ల,72లక్షల 9495రూపాయలు, మెటీరియల్ పనులు కు 5కోట్ల79లక్షల 61వేల 420రూపాయలు ఖర్చు చేసి చేపట్టిన పనులు కు తనిఖీ చేపట్టిన బృందం పలు వ్యత్యాసాలు గుర్తించి వివరాలు నమోదు చేయటం జరిగిందని తెలిపారు. అందులో చేపట్టిన మెటీరియల్ పనులు కు బిళ్ళు జమకాలేదని , సిసి రోడ్లు బిళ్ళు అందలేదని ,విబిజిరామ్ జీ నూతన విధానం లో పనులు కు వెళ్లిన వారికి ఫోటోలు సిగ్నల్ లేక రావకపోవటంతో ఈ మస్తరు రావటం లేదన్న సమస్యలు గుర్తింపు జరిగిందని తెలిపారు. 4200 అపరాధ రుసుము , లక్ష98 వేల రికవరీ విధించినట్లు తెలిపారు. ఎంపీడీవో జె.ఉమామహేశ్వరి ,ఎంపీపీ శెట్టి పద్మావతి పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



మక్కువ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త: మండలంలో బుధవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పార్వతిపురం మన్యం జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కాగాన గోపాలరావు నాయుడు పత్రికా పర్యటనలో తెలిపారు. విద్యుత్తు లైన్ల పక్కన ఉన్న చెట్టుకొమ్మలు కత్తిరించడం వలన విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందన్నారు. కన్నంపేట, ఏ వెంకంపేట, మేలాపువలస, కాశీపట్నం, కొండరైజేరు, పాపయ్య వలస, కొయ్యన్నపేట, కంచేడువలస, వెంకట బైరపురం, డీ సిర్లాం, బొడ్డు సామంత వలస అగ్రికల్చర్ ఫీడర్, చింతలవలస అగ్రికల్చర్ ఫీడర్లకు అంతరాయం కలుగుతుందని స్థానిక ఏఈ శంకర్రావు తెలిపారు.

## పాచిపెంటలో చోరీ.. రెండు లక్షలు అపహరణ

పాచిపెంట, ఏప్రిల్ 7, ప్రభాత వార్త : మండల కేంద్రమైన పాచిపెంటలో రెండు లక్షలు రూపాయలు అపహరణకు గురి కావడంతో బాధితులు లాబోదిబో అన్నారు. మండల కేంద్రమైన పాచిపంట ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గల ఓ ఇంటిలో రెండు లక్షల రూపాయలు అప హరణ గురైంది పాచిపెంటకు చెందిన అనపర్తి రామారావు ఇంటిలో మంగళవారం మధ్యాహ్నం జరిగింది. ఉపాధి పనుల నిమిత్తం ఇంటికి తాళం వేసి వెళ్లిన సమయంలో చోరీకి పాల్పడ్డారు. ఈ విషయమై పాచిపెంట పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు పరిశీలించి క్లూస్ టీంను రప్పించి పరిశీలించారు. ఆ మేరకు దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

